జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 261, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ ఆదివారం -19 - జనవరి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad

విలేకరులు కావలెను

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న
జనం రిపోర్టర్
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.
అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948

‘అదే నాకు చివరి రోజు అవుతుందనుకున్నా’..
ఆయన దయవల్లే బతికున్నాను



తృటిలో చావు నుంచి తప్పించుకుని... ఇండియాకు చేరుకున్నాం: షేక్ హసీనా
ప్రస్తుతం ఇండియాలో ఆశ్రయం పొందుతున్న హసీనా
తనపై కూడా హత్యాయత్నం జరిగిందని వెల్లడి

బడ్జెట్‌లో అన్నదాత వాటా పెరుగుతుందా..?



న్యూఢిల్లీ: భారత ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం వెన్నెముకగా నిలుస్తోంది. లక్షలాది మందికి ఈ రంగం జీవనోపాధిని అందిస్తోంది. అయితే వాతావరణ మార్పుల వల్ల పంటనష్టం పెరుగుతోంది. దాంతో సంప్రదాయ వ్యవసాయ పద్ధతులు పాటిస్తున్న రైతన్నలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఈసారి ప్రవేశపెట్టబోయే బడ్జెట్ లో సుస్థిర వ్యవసాయం దిశగా ప్రభుత్వం కేటాయింపులు పెంచాలి. వీటితో వ్యవసాయ రంగంలో మిగతా 2లో..

ఉచితంగా కరెంట్, మంచినీరు..
కేజ్రీవాల్ వరాల జల్లు



ఢిల్లీ : మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ కన్వినర్ అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ ఓటర్లపై వరాల జల్లు కురిపించారు. మరికొద్ది రోజుల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ విజయం సాధిస్తే.. అద్దె దారులకు ఉచిత కరెంట్, నీటిని అందిస్తామని ప్రకటించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేజ్రీవాల్ మాట్లాడారు. మిగతా 2లో..

మైదుకూరులో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్
కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం

- పారిశుద్ధ్య కార్మికులతో కలిసి గ్రీన్ వాక్ చేసిన సీఎం చంద్రబాబు
- వైఎస్సార్ జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన
- రాయల సెంటర్ నుంచి జడ్పీ హైస్కూల్ వరకు గ్రీన్ వాక్



అమరావతి,: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ వైఎస్సార్ జిల్లా మైదుకూరులో ‘స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్’ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పారిశుద్ధ్య కార్మికులతో కలిసి గ్రీన్ వాక్ చేశారు. మైదుకూరులో రాయల సెంటర్ నుంచి జడ్పీ హైస్కూల్ వరకు గ్రీన్ వాక్ చేశారు. జడ్పీ హైస్కూల్లో సీవరేజి ట్రీట్ మెంట్ పథకానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదరికం లేని సమాజం

కాలుష్యం తగ్గించేందుకు ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలి



ఏపీ ప్రభుత్వంతో ఎంఓయూ చేసుకున్న పీపుల్ టెక్ ఎంటర్‌ప్రైజెస్ సంస్థ
ఓర్వకల్లు దగ్గర 1200 ఎకరాల్లో ఎలక్ట్రిక్ వెహికల్ పార్కు నెలకొల్పేందుకు ఒప్పందం
ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో పీపుల్ టెక్ ఎంటర్‌ప్రైజెస్ సంస్థ ప్రతినిధులు

అమరావతి,: రోజురోజుకు విపరీతంగా పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించేందుకు ఎలక్ట్రిక్ వాహనాల

ఏపీకి కావాల్సిన సాంకేతిక సహకారం అందిస్తాం
ఎన్ఐఎస్‌జీ చీఫ్ ఎగ్జిగ్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ బన్సల్



- ఏపీతో కలిసి పని చేయడానికి సిద్ధమన్న ఎన్ఐఎస్‌జీ
- ఆర్టీజీఎస్‌లో ప్రభుత్వాధికారులతో ఎన్ఐఎస్‌జీ అధికారుల సమావేశం
- తక్కువ ఖర్చుతోనే ప్రభుత్వానికి కన్సల్టెన్సీ సర్వీసులు అందిస్తామని వెల్లడి

అమరావతి,: ఆంధ్రప్రదేశ్‌తో కలిసి పని చేయడానికి తాము ఎంతో ఆసక్తితో ఉన్నామని కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ స్మార్ట్ గవర్నెన్స్ (ఎన్ఐఎస్‌జీ) సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ బన్సల్ అన్నారు. ప్రభుత్వ శాఖలకు కావాల్సిన సాంకేతిక సహకారం అందించడానికితాము సుముఖంగా ఉన్నామన్నారు. శుక్రవారం సచివాలయంలోని మిగతా 2లో..

ఎన్టీఆర్ అంటే నటనకు నిర్వచనం..
నవ రసాలకు అలంకారం



“అధికారం అంటే పేదల జీవితాల్ని మార్చేందుకు వచ్చిన అవకాశం”
నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన మహనీయుడు ఎన్టీఆర్

హైదరాబాద్: నటనలో ప్రయోగాలు చేసిన నటనా ప్రావీణ్యుడు ఎన్టీఆర్ అని సీనియర్ హీరో, హిందూపూర్ ఎమ్మెల్యే బాలకృష్ణ అన్నారు. తెలుగునాట నందమూరి తారక రామారావు విప్లవాన్ని తీసుకొచ్చారని వెల్లడించారు. కష్టజీవుల కన్నీళ్లు, అన్నార్తుల ఆకలి నుంచి టీడీపీ పుట్టిందని చెప్పారు. ఏపీ మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ ఘాట్‌లో సోదరుడు రామకృష్ణతో కలిసి బాలకృష్ణ నిరవాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. పేదలకు ఉపయోగపడే పథకాలను ఎన్టీఆర్ ప్రవేశపెట్టారన్నారు. ఎన్టీఆర్ అంటే నటనకు నిర్వచనమని, నవరసాలకు అలంకారమని చెప్పారు. ఎన్టీఆర్‌అంటే ఒకవర్సిటీ అని,జాతికి

సమరానికి రేవంత్ సై
- కేసీఆర్ వాట్ నెక్ట్స్..!!

- ఈ నెల 26 నుంచి పథకాల జాతర ప్రారంభం
- విదేశీ పర్యటన నుంచి వచ్చిన తరువాత సీఎం రేవంత్ ఈ గణన పైన సమీక్ష
- సీట్ల కేటాయింపులో బీసీలకు 42 శాతం సీట్లు కేటాయించే అవకాశం
- ఏప్రిల్ లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం



హైదరాబాద్: తెలంగాణలో మరో సమరానికి సీఎం రేవంత్ సై అంటున్నారు. పథకాల అమలుకు ఈ నెల 26 ముహూర్తం గా ప్రకటించారు. దీంతో, స్థానిక సంస్థల ఎన్నికలకు ఈ సమయంలోనే వెళ్లాలని ప్రభుత్వ ఆలోచనగా తెలుస్తోంది. ఏఐసీసీ సైతం తాజాగా ఈ ఎన్నికల పైన దిశా నిర్దేశం చేసింది. బీఆర్ఎస్, బీజేపీ ను దెబ్బ కొట్టేందుకు ఇదే సరైన సమయంగా భావిస్తున్నారు. సీఎం రేవంత్ దావోస్ నుంచి వచ్చిన తరువాత ఎన్నికల నిర్వహణ పైన నిర్ణయం తీసుకునే ఛాన్స్ ఉంది. ప్రభుత్వం కసరత్తు

రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి మరీ అబద్ధాలు చెప్పారు: హరీశ్ రావు



- ఇచ్చిన హామీలు అమలు చేశామని ఢిల్లీలో అబద్ధాలు చెప్పారని విమర్శ
- కాంగ్రెస్ సర్కారు ఉద్యోగుల కష్టాలు పట్టించుకోవడం లేదని మండిపాటు
- పాలనపై దృష్టి సారించాలని హితవు

హైదరాబాద్, : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సీఎం గారూ... మీ పాలనలో వేతనాలు అందక ఉద్యోగులు రోడ్డెక్కుతున్నారని మండిపడ్డారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఇచ్చిన హామీలు అమలు చేశామని ఢిల్లీకి వెళ్లి మరీ అబద్ధాలు చెప్పారన్నారు. ప్రతి నెల ఒకటో తేదీనే వేతనాలు చెల్లిస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి చిరు ఉద్యోగుల కష్టాలు కనిపించకపోవడం మిగతా 2లో..


త్వరలో తెలంగాణ బీజేపీకి
కొత్త అధ్యక్షుడు: కిషన్‌రెడ్డి



- వారం రోజుల తర్వాత బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి ఎన్నిక
- పార్టీలో మహిళలకు 33 శాతం పదవులు ఇస్తాం
- 50 శాతంపైగా బీసీలకే అధ్యక్ష బాధ్యతలు ఇచ్చాం

హైదరాబాద్:బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉండాలన్న నిబంధనేది లేదని, వారం రోజుల తర్వాత తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిని ఎన్నుకుంటారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు. శనివారం(జనవరి18) బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియాతో చిట్‌చాట్ మాట్లాడారు.‘ బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్‌ను నేతల ఏకాభిప్రాయంతో సెలక్ట్ చేస్తారు. మిగతా 2లో..

తిరుమలలో ప్రత్యేక దర్శన టికెట్ల
కోటా షెడ్యూల్ విడుదల




21న ఆర్జిత సేవా టికెట్ల విడుదల
జనవరి 23న అంగప్రదక్షిణం టోకెన్లు, శ్రీవాణి ట్రస్టు టికెట్లు
జనవరి 24న ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదల

తిరుమల : తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన సుప్రభాతం, తోమల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవల ఏప్రిల్ నెల కోటాను టీటీడీ శనివారం ఆన్‌లైన్‌లో విడుదల చేసింది. ఈ సేవా టికెట్ల రిజిస్ట్రేషన్ కోసం జనవరి 18 నుంచి 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. ఈ టికెట్లు పొందిన భక్తులు జనవరి 20 నుంచి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి లక్కీడిప్‌లో

చెత్త రవాణా వాహనం ప్రారంభించి
స్వయంగా నడిపిన పవన్ కళ్యాణ్...

నంబూరు గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం
పాల్గొన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
గ్రామంలోని ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం పరిశీలన
35 మంది పారిశుద్ధ్య కార్మికులకు సత్కారం



అమరావతి,: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గుంటూరు జిల్లా పెదకాకాని మండలం నంబూరు గ్రామంలో ‘స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్’ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోని సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ కేంద్రాన్ని పరిశీలించారు. చెత్త సేకరణ, నిర్వహణ, సంపద సృష్టి తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామ స్థాయిలో చెత్త సేకరణకు ఏర్పాటు

'అదే నాకు చివరి రోజు అవుతుందనుకున్నా'..

ఆయన దయవల్లే బతికున్నాను

ఢాకా : బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాని పదవికి రాజీనామా చేసి దేశాన్ని వదిలి భారత్‌కు వచ్చే ముందు తనని, తన చెల్లెలు షేక్ రెహానాను హత్య చేసేందుకు కుట్ర జరిగిందని ఆరోపించారు. గతేడాది ఆగస్టు నెలలో ఉద్యోగ రిజర్వేషన్ల చిచ్చు కారణంగా అదుపు తప్పిన అల్లర్ల నేపథ్యంలో బంగ్లాదేశ్ ప్రభుత్వం కుప్పకూలింది. ప్రధాని పదవికి షేక్ హసీనా రాజీనామా చేశారు. అవమానకర రీతిలో తన సోదరితో కలిసి దేశాన్ని వీడారు. అయితే, నాడు దేశాన్ని వీడే సమయంలో జరిగిన ఘటనను తాజాగా షేక్ హసీనా గుర్తు చేసుకున్నారు. తన బంగ్లాదేశ్ అవామీ లీగ్ పార్టీ ఫేస్‌బుక్ పేజీలో షేక్ హసీనా ఆడియో ప్రసంగాన్ని పోస్ట్ చేశారు. ఆ ఆడియో ప్రసంగంలో 'రెహానా,నేను కేవలం 20-25 నిమిషాల వ్యవధిలో మేం మరణం అంచునుంచి తప్పించుకున్నాము' అని ఆడియో ప్రసంగంలో తెలిపారు. ఆ ఆడియోలో తనను చంపేందుకు వివిధ సమయాల్లో కుట్రలు పన్నారని షేక్ హసీనా గుర్తు చేసుకున్నారు. అందుకు ఆగస్టు 21న జరిగిన హత్యల నుండి, కోటాలిపారాలో జరిగిన భారీ బాంబు నుండి బయటపడటమే నిదర్శనమన్నారు.అల్లాయే లేకపోతే నేను ఇలా మీ ముందు మాట్లాడం సాధ్యమయ్యేది కాదు. కుట్రదారులు నన్ను ఎలా చంపాలని ప్లాన్ చేశారో మీరే చూశారు. అయితే, నేనింకా సజీవంగా ఉన్నానంటే అల్లా దయే. నేను నా దేశంలో ఎందుకు లేకపోయానా? అని ఇప్పటికీ బాధపడుతున్నాను.కట్టుబట్టలతో బంగ్లాదేశ్‌ను వీడాను' అంటూ భావోద్వేగంగా కన్నీరు పెట్టుకున్నారు.

పలు మార్లు హత్యాయత్నం

షేక్ హసీనా పలు మార్లు హత్యహత్నం నుంచి తప్పించుకున్నారు. ఆగస్ట్ 21, 2004న బంగాబంధు అవెన్యూలో అప్పటి ప్రతిపక్ష నాయకురాలు షేక్ హసీనా నిర్వహించిన ఉగ్రవాద వ్యతిరేక ర్యాలీలో గ్రనేడ్ దాడి జరిగింది. ఈ దాడిలో 24 మంది మరణించారు. షేక్ హసీనాతో పాటు 500 మందికి పైగా గాయపడ్డారు. దీంతో పాటు పలు మార్లు హసీనాపై హత్యయత్నం జరగడంతో హసీనా భారీ మొత్తంలో సెక్యూరిటీని ఏర్పాటు చేసుకున్నారు.

ఉచితంగా కరెంట్, మంచినీరు..

కేజ్రీవాల్ వరాల జల్లు

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేజ్రీవాల్ మాట్లాడారు. 'వివిధ కారణాల వల్ల ఉచిత విద్యుత్, నీటి పథకాల ప్రయోజనాలను అద్దెదారులు పొందలేకపోతున్నారు. అద్దెదారులు కూడా ఢిల్లీ నివాసితులేనని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ గెలిస్తే ఈ ప్రయోజనాలు వారికి వర్తిస్తాయని ఆయన అన్నారు.

బీజేపీ సైతం

మరోవైపు, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తొలి విడత మేనిఫెస్టోను విడుదల చేసింది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా మేనిఫెస్టో విడుదల చేశారు. మహిళా సమృద్ధి యోజన పేరుతో ఢిల్లీలో అర్హులైన మహిళలకు ప్రతినెలా 2500 రూపాయలు ఇచ్చే స్కీమ్‌ను అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి కేబినెట్ భేటీలోనే ఆమోదిస్తామని తెలిపారు. పేద మహిళలకు గ్యాస్ సిలిండర్‌పై 500 రూపాయల సబ్సిడీ ఇస్తామన్నారు. వీటితో పాటు మరిన్ని కీలక హామీలిచ్చారు. ఈ సందర్భంగా జేపీనడ్డా మాట్లాడుతూ 'దేశ రాజకీయాల్లో సంస్కృతిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్చారు. గతంలో మేనిఫెస్టోలు ప్రకటించేవారు ఆ తర్వాత వాటిని ప్రకటించిన వాళ్లు కూడా మర్చిపోయారు. బీజేపీ 'సంకల్ప పత్ర' పేరుతో మేనిఫెస్టోలను ప్రకటించడమే కాకుండా వాటిని నిజం చేసి చూపిస్తుంది. బీజేపీ చెప్పింది చేస్తుంది. చెప్పనిది కూడా చేసి చూపిస్తుంది. మోదీ గ్యారెంటీ..అమలయ్యే గ్యారంటీ.2014లో బీజేపీ ఐదు వందల హామిలిస్తే 499 హామీలు అమలు చేశాం.2019లో 235 హామీలిస్తే 225 అమలు చేశాం. మిగతా హామీలు అమలుచేసే ప్రయత్నంలో ఉన్నాయి.

బీజేపీ మేనిఫెస్టోలో కీలక హామీలివే..

హోలీ, దీపావళి పండుగల సమయంలో అర్హులకు ఉచితంగా గ్యాస్ సిలిండర్,గర్భిణీ స్త్రీల కోసం 21000 రూపాయల సాయం ,ఢిల్లీ బస్తీల్లో 5 రూపాయలకే భోజనం అందించేందుకు అటల్ క్యాంటీన్ల ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రకటించింది.

ఎన్టీఆర్ అంటే నటనకు నిర్వచనం.. నవ రసాలకు అలంకారం

మొదటి పేజి తరువాయి

ఎన్టీఆర్ అంటే నటనకు నిర్వచనమని, నవరసాలకు అలంకారమని చెప్పారు. ఎన్టీఆర్‌అంటే ఒకవర్సిటీ అని,జాతికి మార్గదర్శకమన్నారు. అలాంటి మహనీయులకు మరణం ఎప్పటికీ ఉండదని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసం టీడీపీని ఎన్టీఆర్ స్థాపించారని రామకృష్ణ చెప్పారు. తొమ్మిది నెలల్లోనే తెలుగు ప్రజలు ఆయనను ముఖ్యమంత్రిని చేశారని వెల్లడించారు. ప్రాంతాలు వేరైనా తెలుగు వారంతా ఒకటేనని ఎన్టీఆర్ చారని తెలిపారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఎక్స్ వేదికగా నివాళి అర్పించారు. 'సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు' అన్న సూక్తిని మొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసిన మానవతావాది.. నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన మహనీయుడు ఎన్టీఆర్. బడుగు బలహీన వర్గాల వారికి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన సమతావాది.. స్త్రీలకు సాధికారతనిచ్చిన సంస్కర్త.. స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఆ మహానాయకుని స్మృతికి నివాళులర్పిద్దాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో.. "అధికారం అంటే పేదల జీవితాలు మార్చేందుకు వచ్చిన అవకాశం" అని నిరూపించిన మాననీయులు ఎన్టీఆర్ ఆశించిన సమసమాజాన్ని సాధించుకుందాం. ఎన్టీఆర్ ఆశయ సాధనలో అనుక్షణం పనిచేస్తామని.. తెలుగు జాతిని నెంబర్ వన్ చేసేందుకు కంకణబద్ధులై ఉన్నామని తెలుపుతూ.. ఆ యుగపురుషుని వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నాను అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి మరీ


అబద్ధాలు చెప్పారు: హరీశ్ రావు

మొదటి పేజి తరువాయి

ప్రతి నెల ఒకటో తేదీనే వేతనాలు చెల్లిస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి చిరు ఉద్యోగుల కష్టాలు కనిపించకపోవడం దురదృష్టకరమన్నారు. నాలుగు నెలలుగా పంచాయతీ కార్మికులు, మూడు నెలలుగా ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ఉద్యోగులు, నెల గడిచినా మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు వేతనాలు అందక కష్టాలు పడుతున్నారన్నారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్‌లో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్, ఏపీఓలు ఇలా వేలాదిమంది చిరు ఉద్యోగులు... తమకు వేతనాలు చెల్లించాలంటూ ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టుకున్న దయనీయ పరిస్థితి నెలకొందన్నారు. నెలలు గడిచినా వేతనాలు రాకపోవడంతో చిరు ఉద్యోగులకు కుటుంబ పోషణ భారమై, అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుర్చీని కాపాడుకోవడం కోసం ఢిల్లీకి చక్కర్లు కొట్టడం, విదేశాలకు వెళ్లి వేల కోట్ల పెట్టుబడులు తెస్తున్నామని దబ్బా కొట్టుకోవడం తప్ప చేసిందేమీ లేదన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి పాలనపై దృష్టి సారించాలన్నారు.

ఏపీకి కావాల్సిన సాంకేతిక సహకారం అందిస్తాం

ఎన్ఐఎస్‌జీ చీఫ్ ఎగ్జిగ్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ బన్సల్



మొదటి పేజి తరువాయి

ప్రభుత్వ శాఖలకు కావాల్సిన సాంకేతిక సహకారం అందించడానికితాము సుముఖంగా ఉన్నామన్నారు. శుక్రవారం సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్)లో ఎన్ఐఎస్‌జీ సంస్థ ప్రతినిధుల బృందం రాష్ట్ర ప్రభుత్వాధికారులతో సమావేశమైంది. ఈ సందర్భంగా రాజీవ్ బన్సల్ మాట్లాడుతూ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ స్మార్ట్ గవర్నెన్స్ సంస్థ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ సహా వివిధ రాష్ట్రాల్లో చేపడుతున్న వివిధ కార్యకలాపాల గురించి వివరించారు. ఆయా రాష్ట్రాలకు వారి అవసరాలను బట్టి ఈ-గవర్నెన్స్, స్మార్టజీ ప్లానింగ్, డిజైనింగ్ తదితర రంగాల్లో సహకారం అందించడంతో పాటు ఆధునిక సాంకేతిక ప్రపంచంలో వస్తున్న సరికొత్త టెక్నాలజీలను ప్రభుత్వాలు సమర్థవంతంగా వినియోగించుకోవడానికి అవసరమైన సహకారం తాము అందిస్తామని చెప్పారు. తమది ఎలాంటి లాభాపేక్ష లేనటువంటి సంస్థని తెలిపారు. తక్కువ ఖర్చుతోనే ప్రభుత్వానికి తాము కన్సల్టెన్సీ సర్వీసులు అందిస్తామన్నారు. గత రెండు దశాబ్దాలలో తమ సంస్థ ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. 30 వేల మందికి పైగా వివిధ స్థాయిలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు శిక్షణ కల్పించామని, 200లకుపైగా ప్రాజెక్ట్‌లను వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో నిర్వహించామని వివరించారు. ఆంధ్రప్రదేశ్ తమ సంస్థకు మొట్టమొదటి ప్రమోటర్‌గా పనిచేసిందనే విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వంతో మరింత దృఢమైన భాగస్వామ్యం ఏర్పరచుకుని ఏపీ ప్రభుత్వంలో విస్తృతంగా కార్యకలాపాలు నిర్వహించాలని, ఏపీ ప్రభుత్వానికి కావాల్సిన సాంకేతిక సహకారం అందించాలని తమ సంస్థ ఎదురు చేస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశయాలకు అనుగుణంగా రూపొందించిన స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాల సాధనలో కూడా కావాల్సిన సాంకేతిక సహకారం అందించడానికి తాము ఆసక్తిగా ఎదురు చూస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎన్ఐఎస్‌జీతో కలిసి పనిచేయడానికి సుముఖంగా ఉందన్నారు. ప్రభుత్వ శాఖలు తమ కార్యకలాపాలు అమలు చేసే సందర్భంలో ఎదురయ్యే సమస్యలకు సాంకేతిక పరిష్కారాలు అవసరమని, ఆ దిశగా ఈ సంస్థ సహకారం అందించాలని కోరారు. పెట్టుబడులు మౌలిక సదుపాయాల కల్పన శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేశ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇప్పటికే డీప్ టెక్నాలజీ, డ్రోన్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తదితర రంగాలపై చాలా చురుగ్గా పనిచేస్తోందని, ఈ దిశగా ఎన్ఐఎస్టీ సహకారం కూడా తీసుకుంటామన్నారు. ఐటీ కార్యదర్శి ఎన్ యువరాజ్ మాట్లాడుతూ హైదరాబాద్ తరహాలో అమరావతిలో కూడా ఎన్ఐఎస్టీ ఒక కార్యాలయం ఏర్పాటు చేసుకుంటే సముచితంగా ఉంటుందని సూచించగా దానికి ఆ సంస్థ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. తొలుత ఎన్ఐఎస్‌టీ ప్రతినిధుల బృందానికి ఆర్టీజీఎస్ సీఈఓ కె. దినేశ్ కుమార్ స్వాగతం పలికారు.

బడ్జెట్‌లో అన్నదాత వాటా పెరుగుతుందా..?

మొదటి పేజి తరువాయి

ఈ నేపథ్యంలో ఈసారి ప్రవేశపెట్టబోయే బడ్జెట్ లో సుస్థిర వ్యవసాయం దిశగా ప్రభుత్వం కేటాయింపులు పెంచాలి. వీటితో వ్యవసాయ రంగంలో ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించవచ్చు. అధిక విలువలు కలిగిన పంటల్లో ప్రైవేట్ పెట్టుబడులు పెరిగేలా ప్రోత్సాహకాలు అందించవచ్చు. అన్నదాతలకు అనుకూలంగా ఉన్న సాంకేతికతలను అభివృద్ధి చేసేందుకు డిజిటల్ ఇంటిగ్రేషన్‌ను ప్రవేశపెట్టవచ్చు.

స్థితిస్థాపక వ్యవసాయం

వాతావరణ స్థితిస్థాపక వ్యవసాయంలో కరవు, వరదలు, వడగాలులు వంటి తీవ్రమైన పరిస్థితులను తట్టుకునేలా కొత్త పద్ధతులపై ప్రభుత్వం రైతులను ప్రోత్సహించాలి. కరవును తట్టుకునే విత్తనాలు, సమర్థవంతమైన నీటి యాజమాన్య వ్యవస్థలు, భూసార పరిరక్షణ పద్ధతుల వాడకంపై అవగాహన అందించాలి. పంట మార్పిడి, సేంద్రియ వ్యవసాయం వంటి కార్యక్రమాలు భూసారాన్ని పెంచడంతో పాటు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గిస్తాయి. సబ్సిడీలు, సాంకేతిక మద్దతును అందించడం ద్వారా ప్రభుత్వం స్థిరమైన పద్ధతులను అవలంబించేలా రైతులను ప్రోత్సహించాలి.

ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం

ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం వ్యవసాయ ముఖచిత్రాన్ని మార్చడంలో కీలక పాత్ర పోషిస్తుందని నిపుణులు నమ్ముతున్నారు. ప్రైవేటు సంస్థలతో కలిసి పనిచేయడం ద్వారా, వ్యవసాయ



ఉత్పాదకతను మెరుగుపరచడానికి ప్రభుత్వం మరింత సాంకేతికతను ఉపయోగించుకోవాలి. ఉదాహరణకు, పీపీపీల సాయంతో అధునాతన వ్యవసాయ సాంకేతికతలు సృష్టించి వ్యవసాయ పరికరాలు, అధిక నాణ్యత విత్తనాల అభివృద్ధి, వాటి వ్యాప్తిని సులభతరం చేసేలా చూడాలి. ప్రైవేట్ కంపెనీలు కోల్డ్ స్టోరేజీ సౌకర్యాలు, రవాణా నెట్‌వర్క్‌లు వంటి గ్రామీణ మౌలిక సదుపాయాలపై పెట్టుబడి పెట్టేలా ప్రభుత్వం సహకారం అందించాలి. ఈ విధానాలు వ్యవసాయ రంగం సామర్థ్యాన్ని, లాభదాయకతను పెంచుతాయి.

అధిక విలువ కలిగిన పంటలు

వ్యవసాయ ఆదాయాన్ని మరింత వైవిధ్యంగా మార్చడానికి పండ్లు, కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు, ఔషధ మొక్కలు వంటి అధిక విలువ కలిగిన పంటలపై ప్రభుత్వం పెట్టుబడి పెట్టాలి. సాంప్రదాయ ప్రధాన పంటలతో పోలిస్తే ఈ పంటలకు తక్కువ నీరు, భూమి అవసరం అవుతుంది. దాంతోపాటు అధిక రాబడిని పొందే వీలుంది. ఈ దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. ఈ పంటల సాగు పెంచేందుకు రైతులకు ఆర్థిక ప్రోత్సాహకాలు, శిక్షణ అందించాలి. వాతావరణ మార్పులను తట్టుకునే పంట రకాలపై పరిశోధనలు జరగాలి.

డిజిటల్ ఇంటిగ్రేషన్

డిజిటల్ ఇంటిగ్రేషన్ వ్యవసాయ రంగానికి ఎంతో తోడ్పడుతుంది. డిజిటల్ సాధనాల ద్వారా ప్రభుత్వం రైతులకు రియల్ టైమ్ సమాచారాన్ని అందించే వీలుంది. ఉదాహరణకు, మొబైల్ యాప్‌ల ద్వారా వాతావరణ సూచనలు, తెగుళ్ల నియంత్రణ సలహాలు, మార్కెట్ ధరలను అందించవచ్చు. రైతులు ఈ సమాచారంతో అనువైన నిర్ణయాలు తీసుకోవడానికి ఇవి సహాయపడుతాయి. ఇప్పటికీ చాలామంది రైతులు సాంకేతికతకు దూరంగా ఉన్నారు. దీనిపై ప్రభుత్వం ?ప్రజల్లో అవగాహన పెంచాలి. ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌ల్లో రైతులను నేరుగా వినియోగదారులతో అనుసంధానించే అవకాశం ఉంటుంది. దళారులను తొలగించి రైతులకు మద్దతుగా నిలవాలి.

సమరానికి రేవంత్ సై

మొదటి పేజి తరువాయి

ఈ సీఎం రేవంత్ దావోస్ నుంచి వచ్చిన తరువాత ఎన్నికల నిర్వహణ పైన నిర్ణయం తీసుకునే ఛాన్స్ ఉంది. ప్రభుత్వం కసరత్తు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ దిశగా రేవంత్ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అందులో భాగంగా ఈ నెల 26 నుంచి పథకాల జాతర ప్రారంభం కానుంది. రైతు భరోసా తో పాటుగా కొత్త రేషన్ కార్డులను జారీ చేయనుంది. ఈ పథకాల వేడిలోనే ఎన్నికల నిర్వహణ ద్వారా ఏకపక్షంగా ఫలితాలు ఉంటాయని అంచనా వేస్తున్నారు. తాజాగా జరిగిన టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కూడా స్థానిక సంస్థలకు ఎన్నికలు త్వరగా జరపాలంటూ దిశానిర్దేశం చేశారు. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి మూడు, నాలుగు వారాల్లో గ్రామ పంచాయతీలు, జిల్లా పరిషత్తులకు ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధం అవుతున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. పార్టీ సమాయత్తం పార్టీ నేతల సమాచారం మేరకు ఫిబ్రవరి మూడో వారంలో మూడు విడతలుగా గ్రామ పంచాయతీ లకు, నాలుగో వారంలో ఎంపీటీసీ, జడ్పీటీసీలకు ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. కాగా, ఫిబ్రవరిలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు బీసీ రిజర్వేషన్ పెంపు అంశం చిక్కుముడిగా మారింది. ఈ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఈ మేరకు కుల గణన జరుగుతోంది. విదేశీ పర్యటన నుంచి వచ్చిన తరువాత సీఎం రేవంత్



ఈ గణన పైన సమీక్ష చేయనున్నారు. అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో ఈ సర్వే నివేదికను ఆమోదించే అవకాశం ఉంది. బీసీల రిజర్వేషన్‌ను 42 శాతానికి పెంచుకునేలా అవకాశం ఇవ్వాలని కేంద్రాన్ని కోరనున్నట్లు తెలుస్తోంది. ఎన్నికలు ఎప్పుడు ఇందుకు కేంద్రం నుంచి సానుకూలత కనిపించకపోతే.. ఎన్నికల షెడ్యూల్ జారీ చేసి పార్టీ పరం గా సీట్ల కేటాయింపులో బీసీలకు 42 శాతం సీట్లు కేటాయించే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ నెల 26 నుంచి రైతులకు రైతు భరోసా, భూమిలేని రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, రేషన్ కార్డు లేని వారికి కొత్త రేషన్ కార్డుల మంజూరు కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేయనుంది. పథకాల అమలు ఫిబ్రవరి నెలాఖరు లోగా పూర్తి చేస్తే ఎన్నికలకు వెళ్లేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. పథకాలు అందరికీ అందటం ఆలస్యం అయితే, ఏప్రిల్ లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం కనిపిస్తోంది.

చెత్త రవాణా వాహనం ప్రారంభించి స్వయంగా నడిపిన పవన్ కళ్యాణ్...

మొదటి పేజి తరువాయి

చెత్త సేకరణ, నిర్వహణ, సంపద సృష్టి తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామ స్థాయిలో చెత్త సేకరణకు ఏర్పాటు చేసిన వాహనాలను పవన్ కళ్యాణ్ ప్రారంభించి స్వయంగా నడిపారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమ ప్రారంభోత్సవంలో భాగంగా మొదటి విడతగా గ్రామ స్థాయిలో ఏళ్ల తరబడి పేరుకుపోయిన చెత్తను తొలగించారు. శనివారం నాడు రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం ప్రారంభం అయ్యింది. ప్రతి నెల మూడో శనివారం రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకోవడం తెలిసిందే. ఈ క్రమంలో నంబూరు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. రాష్ట్ర ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పొన్నూరు శాసనసభ్యుడు దూళిపాళ్ల నరేంద్ర కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇక, పవన్ కల్యాణ్ నంబూరులోని చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రం వద్ద మొక్కను నాటి 'స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్'



కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామ స్థాయిలో సేకరించిన చెత్త నిర్వహణా క్రమాన్ని పరిశీలించారు. మొదట పళ్లు, కూరగాయల వ్యర్థాల నిర్వహణను పరిశీలించారు. ప్లాస్టిక్ వ్యర్థాల రీ సైక్లింగ్, శానిటరీ వేస్ట్ మేనేజ్ మెంట్ పరికరాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. వ్యర్థాలతో వర్మి కంపోస్ట్ తయారీ విధానాన్ని స్వయంగా పరిశీలించారు. ఇళ్ల నుంచి చెత్త సేకరణకు ఉపయోగిస్తున్న మూడు రకాల బుట్టలను అధికారులు పవన్ కళ్యాణ్ కు చూపారు. తడి చెత్త, పొడి చెత్తతో పాటు విష పూరిత వ్యర్థాలను వేరు చేసేందుకు ఇంటికి మూడు చెత్త బుట్టలు ఇస్తున్నట్లు తెలిపారు. చెత్త నిర్వహణలో ఉపయోగించే వివిధ రకాల యంత్ర పరికరాల పనితీరుని శ్రీ పవన్ కళ్యాణ్ గారు అడిగి తెలుసుకున్నారు. చెత్త నుంచి సంపద సృష్టించే కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్న గ్రామాల వివరాలు, సంపద సృష్టి కేంద్రాల సహకారంతో పండించిన పళ్లు, కూరగాయల ప్రదర్శనను తిలకించారు. అంతేకాదు, ఇటీవల విజయవాడ వరదల్లో అహర్నిశలు పని చేసి పారిశుద్ధ్య మెరుగుదలకు కృషి చేసిన 35 మంది స్వచ్ఛ కార్మికులను పవన్ కళ్యాణ్ సత్కరించారు. ప్రతి ఒక్కరినీ పేరు పేరునా పలుకరిస్తూ, శాలువా కప్పి నూతన వస్త్రాలు, పళ్లు బహూకరించారు.

మైదుకూరులో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్

కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం

మొదటి పేజి తరువాయి

జడ్పీ హైస్కూల్లో సీవరేజి ట్రీట్ మెంట్ పథకానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదరికం లేని సమాజం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం అని స్పష్టం చేశారు. అనంతపురం జిల్లా ఎడారిగా మారకుండా నాడు ఎన్టీఆర్ కాపాడారని తెలిపారు. తెలుగు గంగ, హంద్రీనీవా, గాలేరు-నగరితో రాయలసీమ రతనాల సీమ కావాలని పునాది వేశారని వివరించారు. రాయలసీమలో సూక్ష్మ నీటిపారుదల వ్యవస్థ కోసం 90 శాతం రాయితీ ఇచ్చామని చంద్రబాబు గుర్తుచేశారు. కానీ, వైసీపీ ప్రభుత్వంలో ఆ సబ్సిడీని ఎత్తివేశారని విమర్శించారు. ఇప్పుడు మళ్లీ కూటమి ప్రభుత్వంలో తాము మైక్రో ఇరిగేషన్ కు 90 శాతం సబ్సిడీ ఇస్తున్నామని చెప్పారు. కడపలో ఒకప్పుడు ముఠా కక్షలు ఉండేవని, ముఠాలను పూర్తిగా అణచివేసిన పార్టీ టీడీపీ అని అన్నారు. పోలవరం ప్రాజెక్టు రాష్ట్రానికి జీవనాడి వంటిదని తెలిపారు. పోలవరం దిగువన వేల టీఎంసీల నీరు సముద్రంలోకి పోతోందని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టుకు ఇంకా రూ.85 వేల కోట్లు కావాలని, పోలవరం పూర్తి చేయడమే తన కల అని వెల్లడించారు. పోలవరం నుంచి 300 టీఎంసీల నీరు వస్తే... రాయలసీమ నుంచి రతనాల సీమగా మారుతుందని వివరించారు. తాను రాయలసీమలోనే పుట్టానని, రాయలసీమ రుణం తీర్చుకుంటానని చంద్రబాబు ఉద్ఘాటించారు. రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు, బనకచర్లకు నీళ్లు తీసుకురావడమే తన జీవితాశయం అని స్పష్టం చేశారు. రాజోలిబండ ప్రాజెక్టును కూడా అభివృద్ధి చేస్తామని, 90 వేల ఎకరాలకు నీరు అందిస్తామని చెప్పారు. ఒకప్పుడు ఐటీ అంటే హేళన చేశారని, కానీ ఇప్పుడు తాము వాట్సాప్ గవర్నెన్స్ ను కూడా తీసుకువస్తున్నామని అన్నారు. ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)ని ఉపయోగించుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు. కూటమిని నమ్మి ప్రజలు ఓట్లేశారని, రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతోందని వ్యాఖ్యానించారు. రైల్వే ప్రాజెక్టులను పూర్తి చేసే బాధ్యత తీసుకున్నామని, రాష్ట్రంలో రోడ్లను బాగుచేస్తున్నామని చెప్పారు. తెలుగుదేశం పార్టీ పరంగా ఒక కోటి సభ్యత్వాలతో చరిత్ర సృష్టించామని చంద్రబాబు సగర్వంగా చెప్పారు. కార్యకర్తలకు అన్ని విధాలా అండగా ఉంటున్నామని, సభ్యత్వం తీసుకున్న వాళ్లు మరణిస్తే రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పిస్తున్నామని వివరించారు.

త్వరలో తెలంగాణ బీజేపీకి కొత్త అధ్యక్షుడు: కిషన్‌రెడ్డి

మొదటి పేజి తరువాయి

బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్‌ను నేతల ఏకాభిప్రాయంతో సెలెక్ట్ చేస్తారు. వారం రోజుల తర్వాత బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి ఎన్నిక ఉంటుంది. బీఆర్ఎస్ పార్టీలో తర్వాత ప్రెసిడెంట్ ఎవరో తెలిసిపోయింది.బీఆర్ఎస్ అనేది ఒక ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ.బీజేపీలో వచ్చే అధ్యక్షుడు ఎవరో ఎవరు చెప్పలేరు. కొత్త సభ్యత్వాలు,పోలింగ్ బూత్ కమిటీలు,మండల కమిటీలు పూర్తయ్యాయి.జిల్లా కమిటీల ఎన్నిక ప్రక్రియ నడుస్తోంది.600 మండల కమిటీలు పూర్తి చేస్తాం..అందులో 50 శాతంపైగా బీసీలకే అధ్యక్ష బాధ్యతలు ఇచ్చాం. పార్టీలో మహిళలకు 33 శాతం పదవులు ఇస్తాం.స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తాం. తెలంగాణలో ఎవరితో పొత్తు ఉండదు..బీజేపీ ఒంటరిగా పోటీ చేస్తుంది. గ్రామ పంచాయతీలకు కేంద్రం నుంచి మూడు వాయిదాల నిధులు రాలేదంటే అందుకు కారణం స్థానిక సంస్థల ఎన్నికలు జరపకపోవడమే.రేవంత్ రెడ్డి ప్రచారం చేస్తే ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు పడతాయా ? ఉచితాలు వద్దు అని బీజేపీ ఎక్కడా చెప్పలేదు. రాష్ట్ర ఆదాయ వనరులు చూసుకొని పథకాలు అమలు చేయాలి. కేంద్రానికి వచ్చే ఆర్థిక వనరులను బేరీజు వేసుకొని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాం.హైదరాబాద్‌లో ఏడు నెలలుగా వీధి దీపాలు కాలిపోతే నిధుల కొరత ఏర్పడింది. పునర్విభజన చట్టం ప్రకారం ఏపీకి నిధులు కేటాయించాం. తెలంగాణలో మద్యంపై వచ్చిన డబ్బులు కూడా డైవర్ట్ చేశారు.హైడ్రా కొత్తది కాదు..గతంలో ఉన్నదానిని పేరు మార్చారు.మూసీ సుందరీకరణకు నిబంధనల మేరకు కేంద్రం నిధులు ఖచ్చితంగా ఇస

దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వర్గీయ శ్రీ తాడినాడ సాంబశివరావు గారి వర్ధంతి సందర్భంగా నిరుపేదలకు భోజనం పంపిణీ



పొదిలి(జనం రిపోర్టర్):రాజమండ్రి వాస్తవ్యులు కీర్తిశేషులు స్వర్గీయ శ్రీ తాడినాడ సాంబశివరావు గారి వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీ తాడినాడ నరసింహమూర్తి గారు మరియు వారి కుటుంబ సభ్యులు ఈరోజు నలుగురికి భోజనం అందించాలని మంచి ఉద్దేశంతోటి హోప్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ చేతులమీదుగా దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ వారికి భోజనం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఈ రోజు స్వర్గీయ శ్రీ తాడినాడ సాంబశివరావు గారి పేరు మీద దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ మరియు హోప్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో పొదిలి కాలేజీ రోడ్డులోని శ్రీపతి నగర్లో నిరుపేదలకు అన్నదానం ఏర్పాటు చెయ్యడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు, ఆంజనేయులు, రాధా, శ్రీను, బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం రాష్ట్ర నాల్గవ మహాసభలను జయప్రదం చేయండి



అమరచింత (వనపర్తి ప్రతినిధి)(జనం రిపోర్టర్):ప్రజా పోరాటాల రథసారథి భారత కమ్యూనిస్టు పార్టీ. మార్క్సిస్టు. సిపిఎం తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలను విజయవంతం చేయాలని పోస్టర్ రిలీజ్ అమరచింత మండల సిపిఎం మండల పార్టీ నాయకులు బి వెంకటేష్ అజయ్ ఆర్. ఎన్ రమేష్ కోరారు. శనివారం మండల కేంద్రంలోని జి శ్రీనివాసులు ఉస్మారక స్థూపం వద్ద బహిరంగ సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఎం తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలు జనవరి 25,26,27,28 తేదీలలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతాయని అన్నారు.మహాసభల సూచికంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పోస్టర్ రిలీజ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జనవరి 25వ తేదీన సంగారెడ్డి ప్రాంతంలో పెద్ద ఎత్తున ప్రజా ప్రదర్శన బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఈ యొక్క మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ బృందాకరత్ కామ్రేడ్ బీవీ రాఘవులు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం మిగతా రాష్ట్ర నాయకులు పాల్గొంటారని అన్నారు. సిపిఎం తెలంగాణ రాష్ట్రంలో మూడు సంవత్సరాల కాలంలో జరిగిన ఉద్యమాలను సమీక్షించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవడానికి ఈ నాలుగు రోజులపాటు ప్రజా సమస్యలు చర్చించి అసంఘటిత కార్మికుల సమస్యలు చర్చించి కార్యాచరణ రూపొందించి భవిష్యత్తు ఉద్యమాలని నిర్మించడానికి ఈ మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు నరసింహ బుచ్చన్న శ్యాంసుందర్ కరుణాకర్ వెంకటేష్ ప్రభాకర్ విజయ్ సుజ్ఞానం ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి. ఆంధ్రుల ఆరాధ్యుడు నందమూరి

వర్ధంతి సభలో జమాల్ ఖాన్.



ఎట్ట పాక అల్లూరి సీతారామరాజు జిల్లా(జనం రిపోర్టర్):చింతూరు ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి ఆయుర్వేద వైద్యులు జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ ఆవరణలో శనివారం జరిగింది. తొలుత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలను వేసి ఘనంగా



నివాళులర్పించారు. ఆంధ్రుల ఆరాధ్యుడు నటసార్వభౌముడు, రాజకీయ దురంధరుడు పేదల పెన్నిధి డాక్టర్ బిరుదాన్ కితుడు నందమూరి తారకరామారావు అని కొనియాడారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు పరచడం లో ఆయనకు ఆయనే



సాటి అన్నారు. ఆయన ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ ఆయన చూపిన బాటలో నడవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మాజీ ఉప సర్పంచ్ పి సాల్మన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతిరుణం తీర్చుకున్న యుగపురుషుడు ఎన్టీఆర్







ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా పెద్దకాకాని మండలంలో ఘన నివాళులు అర్పించారు పెదకాకాని సగరపాలెం, లూధన్ గిరి, పాతూరు. పెదకాకాని సెంటర్, తక్కెలపాడు, ఉప్పలపాడు. లో ఎన్టీఆర్ కు ఘన నివాళి అర్పించారు 29వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలతో ఘన నివాళులు అర్పించడం జరిగింది.. మండల టిడిపి అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్న క్యాంటీన్



లు పునప్రారంభించి కూటమి ప్రభుత్వం పేదల ఆకలి తీరుస్తుందని తెలుగుదేశం పార్టీ ఎప్పుడు తెలుగుజాతికి అండగా నిలబడుతుందని తెలిపారు

(జనం రిపోర్టర్):కొర్రపాటి సురేష్ మాట్లాడుతూ నటుడిగా ఆదరించిన తెలుగుజాతి తెలుగుదేశం పార్టీ స్థాపించి ప్రజాసేవతో సంక్షేమం అభివృద్ధితో రుణం తీర్చుకున్న యుగపురుషుడు ఎన్టీఆర్ అని తెలుగు భాష జాతి ఉన్నంతకాలం మరిచిపోలేని నాయకుడు అనే రాష్ట్రం ఎన్టీఆర్ ఫిలిం యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమత నారా చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షులు కుక్కల మల్లికార్జునరావు టిడిపి నేతలు రాచపూడి మధ్రిదాసు, గొల్లపల్లి చిట్టిబాబు, చిరుమామిళ్ల విజయబాబు. లింగంగుంట్ల సాల్మను ఆత్మకూరు వెంకటేశ్వర్లు దర్శి భాస్కరరావు ఉప్పల శివాజీ దర్శి వెంకటేశ్వరరావు బోయపాటి రామ్మోహన్ కోలాటం లింగంగుంట్ల రామకృష్ణ తోటి నారయ్య అమర సురేష్ బురదగుంట్ల కాళిదాసు బుర్ర సుమతి వెంకటేశ్వర్లు బాజీ గోపాలం బంగారు రాధా మరియరాణి తదితరులు పాల్గొన్నారు

స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివాస్ ప్రోగ్రాంలో పాల్గొన్న గుండాల ఎంపిటిసి పురుషోత్తపట్నం సర్పంచ్



ఎట్టపాక (జనం రిపోర్టర్):అల్లూరి సీతారామరాజు జిల్లా,ఎటపాక మండలం,గుండాల పంచాయితీ, గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాష్ ప్రోగ్రాం కు స్థానిక ప్రజాప్రతినిధులైన గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి మరియు పురుషోత్తపట్నం సర్పంచ్ బుద్దా ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ప్రజా



ప్రతినిధులు అధికారులు అందరూ కలిసి ముందుగా స్వచ్ఛ దివాస్ కార్యక్రమం గురించి ప్రతిజ్ఞ చేసి, అనంతరం సెయింట్ ఆన్స్ స్కూల్ జంక్షన్ నుంచి గోళ్ళగట్ట రోడ్ లో రోడ్లకు ఇరువైపులా ఉన్న చెత్తను దగ్గరగా పోగు చేసి చెత్త ను కాల్చి వేయడం జరిగింది. ఈ సందర్భంగా గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఒక్క వ్యక్తికి కూడా పరిశుభ్రత మరియు పరిసరాల మీద అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా దానిలో భాగంగా, వ్యక్తిగత పరిశుభ్రత- ఒకరి ఆరోగ్యానికే భద్రత, పరిసరాల పరిశుభ్రత- ప్రజలందరికీ భద్రత, చెత్త నుండి సంపద - చేద్దాం రండి ముందర! చీపురు పట్టు చెత్తను నెట్టు - అదే ప్రగతికి తొలి మెట్టు! పర్యావరణాన్ని పరిరక్షించండి- భావితరాలను సంరక్షించండి! మనలో మార్పు తెచ్చుకుందాం- మన గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా నడిపిద్దాం! అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, పురుషోత్తపట్నం సర్పంచ్ బుద్ద ఆదినారాయణ, పంచాయతీ కార్యదర్శి పూసం నాగేశ్వరరావు, సచివాలయం స్టాఫ్, హెల్త్ మరియు వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

300 లీటర్ల బెల్లం ఊరీట ధ్వంసం

నాటు సారా కాసే భట్టిలను ధ్వంసం చేసిన పోలీసు అధికారులు



రేపల్లె (జనం రిపోర్టర్):అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ వింగ్ ,ఒంగోలు వారి ఆదేశాలు మేరకు నిజాంపట్నం మండలంలోని దిండి పంచాయతి పరిధి గల అదవల గ్రామ పరిసర ప్రాంతాలలో నాటు సారా కాస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు ,ఒంగోలు ఎన్ఫోర్స్మెంట్ వింగ్ ,రేపల్లె పీ అండ్ ఈ ఐ దివాకర్ గారు , స్థానిక నగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సీఐ మార్టురి శ్రీరామ్ ప్రసాద్ గారు శనివారం వారి వారి సిబ్బందితో కలిసి అదవల గ్రామ%శీ% లో గల మడ అదవులలో దాడులు నిర్వహించగా రెండు ప్రాంతలలో నాటు సారా తయారీ కోసం దాచి ఉంచిన మొత్తం 300 లీటర్ల బెల్లం ఊటను కనుగొని ధ్వంసం చేసినట్లు నగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సీఐ చెప్పారు. అదేవిదంగా నాటు సారా తయారీ కోసం ఏర్పాటు చేసిన రెండు నాటు సారా బట్టిలను ధ్వంసం చేసినట్లు అయన తెలిపారు. నాటు సారాని తాయారు చేసే మరియు అమ్మే వ్యక్తుల పై నిరంతర నిఘా ఉంటుంది కనుక నాటు సారా తయారీ గురించి అమ్మకాల గురించి మీకు ఏమైనా కొత్త సమాచారం తెలిసిన యెడల ఈ క్రింది నెంబరు కు తెలియజేయగలరు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని అయన తెలియజేశారు. నాటు సారా తయారీ మరియు అమ్మకాలు చేసే వ్యక్తులను దిండి పంచాయతి పరిధిలో గల అదవల,పరిశవారిపాలెం ,జంపనివారిపాలెం,కేసనివారిపాలెం,యేమినేనివారిపాలెం ప్రాంతాలలో గుర్తించమని వారిపై బైండ్ఓవర్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. అంతే కాకుండా నిజాంపట్నం మండలంలో నల్లబెల్లంను నాటు సారా తయారీదారుడికి అమ్మేవారిపై కూడా ప్రత్యేక దృష్టి కేంద్రికరించామన్నారు.గతంలో నాటు సారాని అమ్మినవారిపైన మరియు వారికీ సహకరించిన వారిపై కొన్ని బైండ్ ఓవర్ కేసులు నమోదు చేసామని ,అదే విదముగా నాటు సారా సేవించడం అనేది అరోగ్యనికి హానికరం కావున ప్రజలు గుర్తువిరిగి నడుచుకోవాలని నగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సీఐ గారు సూచించారు.ఈ దాడులలో కానిస్టేబుల్ కె.శ్రీనివాసరెడ్డి, కె మధుసూదన్ రావు , పీ.శ్రీనివాసరెడ్డి , కె వెంకట రమణ మరియు స్టేషన్ డ్రైవర్ పాల్గొన్నారు.

బి. పప్పూరు పీహెచ్సీ, లో స్వచ్ఛ - ఆంధ్ర కార్యక్రమము



నార్పల (జనం రిపోర్టర్):నార్పల మండల పరిధిలో గల బి .పప్పూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారి డాక్టర్ వై మహేంద్ర నాథ్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమము నిర్వహించినారు. ఈ కార్యక్రమమునకు హాజరైన సిబ్బందికి ఈ క్రింది విషయాలను తెలియజేశారు.. 1. పరిసరాలు పారిశుద్ధ్యం 2.ప్రజా ఆరోగ్యం 3.పరిశుభ్రత ఆరోగ్య భద్రత 4.వ్యక్తి పరిశుభ్రత - ఆరోగ్యానికి పూర్తి భద్రత మొదలగు విషయాలపై అవగాహన కల్పిస్తూ, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఇకనుండి ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ - ఆంధ్ర కార్యక్రమమును జరుపుకోవాలని ప్రభుత్వము నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు శ్రీరాములు, ఆసుపత్రి సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు గ్రీన్ అంబాసిడర్స్ పాల్గొన్నారు.

పట్టణంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం



రేపల్లె (జనం రిపోర్టర్): స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర" ర్యాలీ లో శ్రీయుత రేవెన్యూ డివిజన్ అధికారి రామలక్ష్మి రేపల్లె వారు పట్టణంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ర్యాలీలో రేవెన్యూ డివిజన్ అధికారి రామలక్ష్మి రేపల్లె వారు ర్యాలీకి ముందు ఆమె మాట్లాడుతూ, "పరిశుభ్రత మన వ్యక్తిగత బాధ్యతగా మారాలి. మన ఇంటి పరిసరాలు, వీధులు శుభ్రంగా ఉంటేనే ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుంది. ప్లాస్టిక్ మాలిన్యాన్ని తగ్గించడం, పునర్వినియోగాన్ని పెంపొందించడం ద్వారా మన పర్యావరణాన్ని రక్షించాలి. ప్రత్యేకించి యువత ఈ ఉద్యమంలో కీలక పాత్ర పోషించాలి" అని తెలిపారు.ఆమె ప్రజలను ఉద్దేశించి, "ప్రతి ఒక్కరూ తమ జీవితంలో చిన్న మార్పులు చేసి పెద్ద ఫలితాలను సాధించవచ్చు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, చెట్లను నాటడం వంటి చిన్న చర్యల ద్వారా భవిష్యత్తు తరాలకు మెరుగైన జీవనావకాశాలను అందించగలం" అని సూచించారు, ఈ కార్యక్రమంలో, ఎమ్మార్వో ఎం శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, ఎంపీడీవో శోభారాణి . మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



రేపల్లె (జనం రిపోర్టర్):రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ డెవలప్మెంట్ డైరెక్టర్ నిజాంపట్నం మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,బొమ్మిడి రామకృష్ణ స్వగృహం వద్ద తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ఎన్ టీ రామారావు 29వ వర్ధంతిని శనివారం ఘనంగా జరిపించారు. ఈ సందర్భంగా బొమ్మిడి రామకృష్ణ మాట్లాడుతూ రాజకీయ దక్షతకలిగి, చెప్పిన మాటకు కట్టుబడి అనేక సంక్షేమ ఫలాలను అందించిన మహా నేత ఎన్టీఆర్ అని ధైర్యంగా మద్యపాన నిషేధాన్ని అమలు చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. అదేవిధంగా చంద్రబాబు నాయుడు పార్టీని నాయకులను అధికారులను ఎంతో చాకచక్యంగా నడిపించి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడన్నారు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లోకేష్ లు కూడా రాష్ట్ర అభివృద్ధికి ప్రజా సంక్షేమాలకు పాటుపడుతున్నారు అన్నారు. మహానేత ఎన్టీఆర్ శిలా విగ్రహాన్ని ఈ గ్రామంలో పెట్టించాలనేది తన కొన్నేళ్ల కోరిక అని త్వరలో ఆ కార్యక్రమాన్ని నాయకులు కార్యకర్తల ద్వారా పూర్తి చేస్తానన్నారు. కార్యక్రమానికి తాతా నాగేశ్వరరావు, ఇమ్రాన్ ఖాన్, జిలాని ఖాన్ బాజీపాలెం టౌన్ టిడిపి అధ్యక్షుడు, గాలి వాసు, అన్ రాజు లక్ష్మీనారాయణ, నడకుదుటి శివాంజనేయులు, కొండేపు ఓంప్రసాద్ జనసేన పార్టీ, టిడిపి నాయకులు కార్యకర్తలు విరివిగా పాల్గొన్నారు.

జర్నలిస్టు నముండ్ల శ్రీనివాస్ ను పరామర్శించిన, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్.....



రామగుండం(జనం రిపోర్టర్):రామగుండం:జనవరి 18. గోదావరిఖని ప్రాంతానికి చెందిన ప్రజాలక్ష్యం తెలుగు దినపత్రిక రిపోర్టర్ నముండ్ల శ్రీనివాస్ ను, మాజీ రామగుండం ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బి ఆర్ఎస్ అధ్యక్షులు కోరుకంటి చందర్ శనివారం పరామర్శించారు. శ్రీనివాస్ తల్లి నముండ్ల రాజమ్మ అనారోగ్యంతో జనవరి 11న. పరమపదించినారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చందర్ శ్రీనివాస్ స్వగ్రామం సుల్తానాబాద్ మండలంలోని, అల్లిపూర్ (రేగడి మద్దికుంట) గ్రామంలోని అతని నివాసం లో కలిసి ఓదార్చారు.ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ.. శ్రీనివాస్ తల్లి రాజమ్మ ఆత్మకు శాంతి కలగాలని, ఆ భగవంతుడిని వేడుకుంటున్నానని అన్నారు. శ్రీనివాస్ తల్లి రాజమ్మ మరణించడం తీరని లోటు అని ఆయన అన్నారు.కాగా శ్రీనివాస్ తో పాటు అతడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని చందర్ వ్యక్తపరిచారు.

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల భాగంగా, విద్యార్థులకు అవగాహన సదస్సు...

రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత.... రోడ్డు భద్రతా నియమాలు నిబంధనలు పాటించాలి.... ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్...



రామగుండం(జనం రిపోర్టర్):రామగుండం:జనవరి 18. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో పెద్దపల్లి గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాల లలో విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్, రాష్ డ్రైవింగ్, హ్రీబుల్ రైడింగ్, హెల్మెట్ ఉపయోగం పై అవగాహనా కల్పించారు.ఈ కార్యక్రమంలో సీఐ మాట్లాడుతూ... ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా,రోడ్డు నియమాలు, నిబంధనలు పాటిస్తూ, ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని అన్నారు. ప్రమాదాలు ఎక్కువగా అతివేగంగా వాహనాలు నడుపుతూ, అనేక ప్రమాదాలకు గురి అవుతున్నారని, వాహనాలు నడిపే సమయంలో తమ ప్రాణాలనే కాకుండా తమపై ఆధారపడి, కుటుంబ సభ్యులను దృష్టిలో వుంచుకొని, వాహనాలను నడుపుతూ సురక్షితంగా గమ్యస్థానం చేరుకోవాలని అన్నారు. వాహనదారులు వాహన వేగం నిర్ణీత వేగం తగ్గించి నడపడం వల్ల ప్రమాదాలు తగ్గుతాయని అన్నారు. డ్రంకెన్‌డ్రైవ్, అతివేగం, మొబైల్ ఉపయోగిస్తూ డ్రైవింగ్, సీట్ బెల్ట్ లేకుండా ప్రయాణించుట హెల్మెట్ లేకుండా ప్రయాణించడం లాంటి సమయంలో రోడ్డు ప్రమాదం సంబవిస్తే అధిక ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందని జాగ్రత్తలు పాటిస్తూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సురక్షితంగా తమ గమ్యాన్ని చేరాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ సహదేవ్ సింగ్, ప్రిన్సిపాల్ రవీందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమం



రేపల్లె (జనం రిపోర్టర్):మండల కేంద్ర మై న నిజాంపట్నం పంచాయతీ లో జరిగిన స్వచ్ఛ భారత్ మిషన్ పథకం లో భాగంగా నిజాంపట్నం పంచాయతీ ఉద్యోగులు, కార్మికులతో కలసి ప్రతి నెల మూడవ శనివారాన్ని స్వచ్ఛభారత్, స్వచ్ఛత, మరియు ఆరోగ్య పరిశు భ్రతలపై అవగాహన పెంచుకునే విధంగా కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. పంచాయతీ పురవీధులలో తిరుగుతూ తడి చెత్త పొడి చెత్త వేరు చేయాలని , పరిసరా లపరిశుభ్రత అంటూ పలుకుతూ అందరికీ అర్థం అయ్యేలా వినిపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సభ్యులు నర్రా సుబ్బయ్య, మన పరిసరాలను మనమే శుభ్రం చేసుకొని, శుభ్రత పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకొని ఆరోగ్యంగా జీవించాలన్నారు. అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మడి రామక్రిష్ణ పాల్గొని కార్యక్రమం యొక్క ఉద్దేశమ్ చాలా మంచిద న్నారు. ఉద్యోగులు, కార్మికులు, కార్యకర్తలతో మనవహారం గా ఏర్పడి పరిశు భ్రతపై ప్రతిజ్ఞ చేశారు.. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నర్రా నాగలక్ష్మి , నాయుడు గోపి ,మండల, పంచాయతీ ఉద్యోగులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

సంక్షేమ పథకాల మార్గదర్శి ఎన్టీఆర్... విజయవాడ ఎంపీ కేశినేని శివనాద్...



విజయవాడ..(జనం రిపోర్టర్): దేశానికి సంక్షేమ పథకాల మార్గదర్శనం చేసిన మొట్టమొదటి వ్యక్తి నందమూరి తారక రామారావు అని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ కొనియాడారు, శనివారం విజయవాడ ఎన్టీఆర్ సర్కిల్లో ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులర్పించిన ఎంపీ కేశినేని మాట్లాడుతూ, సినీ రంగంలో రాజకీయ రంగంలో రికార్డులు సృష్టించిన ఘనత ఎన్టీఆర్కే సాధ్యమైందని. పేదవాళ్లకు కూడు, గూడు,గుడ్డ అనే వినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించిన నందమూరి తారకరామారావు 9 నెలలోనే అధికారం చేపట్టి పేద,బడుగు ప్రజల కోసం అహర్నిశలు పాటు పడిన వ్యక్తి అని కొనియాడారు. దేశంలోనే ప్ర ప్రథమంగా కిలో బియ్యం రెండు రూపాయలకు అందించిన ఘనత ఎన్టీఆర్ దే, సినీరంగంలో మకుటం లేని మహారాజుగా ఎదిగిన ఎన్టీఆర్ తెలుగుదేశం స్థాపించి ఢిల్లీ పీఠంపై ఉన్న కాంగ్రెస్ పార్టీని గడగడ లాడించారనిచెప్పారు. అనంతరం తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు మాట్లాడుతూ ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన రెండు రూపాయల కిలో బియ్యం పథకం దేశం మొత్తాన్ని ప్రభావితం చేసిందన్నారు. పేదలకు పెన్షన్ ఇచ్చే పథకాన్ని కూడా ఎన్టీఆర్ ప్రారంభించారని, ఈరోజు పేదలు నెలకు 4000 పింఛను తీసుకుంటున్నారంటే అది ఎన్టీఆర్ పెట్టిన పథకమని, పేదలకు పక్క గృహాలు నిర్మాణం చేసి ఇచ్చే కార్యక్రమాన్ని ఎన్టీఆర్ ప్రారంభించారని, ఎన్టీఆర్ ప్రారంభించిన పార్టీలో తాను ఎమ్మెల్యేగా ఉండడం తన అదృష్టంగా భావిస్తున్నాను అని, తామంతా కలిసికట్టుగా ఉండి ఎన్టీఆర్ ఆశాలను ముందు తీసుకెళ్తామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బొప్పన భవన కుమార్,చెన్నుపాటి గాంధీ,కోనేరు శ్రీధర్ కార్పొరేటర్ మమ్మునేని ప్రసాద్,దేవినేని అపర్ణ పలువురు డివిజన్ నాయకులు పాల్గొని ఎన్టీ ఆర్ కి ఘనంగా నివాళు లర్పించారు..

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



రేపల్లె (జనం రిపోర్టర్):ప్రతి ఒక్కరూ వారి గృహాల మధ్య పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రాష్ట్ర రెవిన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపులు శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు శనివారం నియోజకవర్గంలోని నగరం మండలం చినుమట్లపూడి గ్రామంలోలిస్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛత దివస్‌లి కార్యక్రమంలో పాల్గొన్న అనగాని శివప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ స్వచ్ఛత దివాస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే అంటూ వ్యాధులు ప్రబలకుండా ఉంటాయని దోమలు రాకుండా ఉంటాయని తెలియజేశారు ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛంద ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా నాయకులు కార్యకర్తలు అధికారులు పరిసరాలను పరిశుభ్రం చేసే కార్యక్రమాలలో పాల్గొనాలని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో, మాజీ ఎంపీపీ విచారపు వీరయ్య , నగరం మండల అధ్యక్షులు చింతల సుబ్బారావు , కరీముల్లా . మున్నాఫ్ . మరియు అధికారులు...

నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆక్రమణకు గురైన స్థలాన్ని పరిశీలించిన...

మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్.. ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం... ప్రభుత్వం డిగ్రీ కళాశాల స్థలాన్ని కాపాడుతాం...







వరంగల్ (జనం రిపోర్టర్): నర్సంపేట పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్థలాన్ని కొంతమంది వ్యక్తులు చదును చేసి ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తుండటంతో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి దృష్టికి రావడంతో వారి ఆదేశానుసారం ఆక్రమణకు గురవుతున్న డిగ్రీ కళాశాల భూమిని నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ పాలాయి శ్రీనివాస్ పరిశీలించడం జరిగింది. మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూమిని సంక్రాంతి సెలవుల్లో ఎవరు లేని సమయంలో కొందరు వ్యక్తులు ఆక్రమించడానికి చదును చేయడం జరిగింది. ఇట్టి విషయాన్ని డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించడం జరిగింది వారి ఆదేశానూసారం స్థలాన్ని పరిశీలించడం జరిగిందని అన్నారు, నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి కోసం గౌరవ ఎమ్మెల్యే వారి యొక్క ఎస్ డి ఎఫ్ నిధులనుండి కాంపౌండ్ వాల్ కోసం 15 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని, అదేవిధంగా నూతన తరగతి గదుల నిర్మాణానికి 20 రూపాయలు కేటాయించి గదుల నిర్మాణం పూర్తి చేయడం కూడా జరిగిందని మరొక మూడు గదుల నిర్మాణానికి ప్రతిపాదనలు కూడా పంపించడం జరిగిందని అన్నారు, ప్రభుత్వ విద్య సంస్థలను కాపాడాలని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని లక్ష్యంతో వాటి అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కృషి చేస్తున్నాడని అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలాన్ని ఆక్రమించిన విషయాన్ని రెవెన్యూ అధికారులకు తెలియజేయడం జరిగిందని ఆక్రమార్కులు ఎవరైనాఉపేక్షించేది లేదని ప్రభుత్వ భూములు కబ్జా చేయాలనుకునే వారిపై చట్టప్రకారం శిక్ష పడేలా చూస్తామని అయన అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఆర్ డి ఓ,ఎం ఆర్ ఓ ని కలిసిన మార్కెట్ కమిటీ పాలాయి చైర్మన్ శ్రీనివాస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆక్రమణకు గురైన భూమిని సందర్శించిన ఆర్డిఓ ఉమారాణి, ఎమ్మార్వో రాజేష్ కళాశాల ప్రిన్సిపాల్ మల్లం నవీన్ అధ్యాపక బృందం స్థలాన్ని పరిశీలించారు.

వ్యాధుల నివారణకు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

రేపల్లె (జనం రిపోర్టర్):వ్యాధుల నివారణకు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఎంపీడీవోలు శోభారాణి అన్నారు. శనివారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛభారత్ స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని పంచాయతీల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆ మాట్లాడుతూ గృహాల పరిసరాలలో మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు, వారంలో ఒకరోజు డ్రై డే గ ఎవరికివారు ప్రకటించుకుని ఖాళీ స్థలాల్లో కొబ్బరి బోండాలు టైర్లు వాటర్ ట్యాంకులను శుభ్రపరుచుకోవాలని ఆమె తెలియజేశారు. దోమలు నిల్వ ఉండకుండా ఉండేందుకు పనికిరాని వస్తువులను దహనం చేయాలని ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది వీఆర్వోలు ఎంపీటీసీలు సర్పంచులు వార్డు మెంబర్లు పాల్గొన్నారు

విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలి... ఎంపీపీ విజయ నరసింహరాజు..



భీమవరం (జనం రిపోర్టర్): ప్రతి ఒక్కరూ విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా చిన అమిరం గ్రామంలో గ్రామస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ జరిగింది. శనివారం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో గెలుపొందిన విజేతలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీపీ విజయనసింహరాజు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్నీ, చందు, బద్రి, సుమంత్, మహేష్ ల ఆధ్వర్యంలో ఈ పోటీలు విజయవంతంగా జరిగాయని, ఈ సందర్భంగా వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. క్రీడల్లో రాణించిన వారికి కూడా ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. ఏ క్రీడ అయిన గ్రామీణ స్థాయిలో ప్రారంభమవుతుందని, గ్రామీణ స్థాయి నుండి జాతీయస్థాయి వరకు ఎంతోమంది క్రీడాకారులుగా ఎదిగి భవిష్యత్తును బంగారు బాట చేసుకున్నారని, రాష్ట్రానికి, దేశానికి, పుట్టి పెరిగిన ప్రాంతానికి గర్వకారణంగా నిలిచారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బుద్ధరాజు శ్రీనివాసరాజు, కోమటి రవి , గొట్టుముక్కల లక్ష్మీపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట పట్టణంలోని నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతిని ఘనంగా జరుపుకోవడం జరిగింది



వరంగల్:(జనం రిపోర్టర్): నర్సంపేట పట్టణంలోని అంగడి సెంటర్ లో ఎంటీఆర్ విగ్రహానికి నర్సంపేట నియోజక వర్గ మాజీ ఇంచార్జి(అడా కమిటీ మెంబర్)అడుప నర్సింగరావు పూల మాల వేసి ఘనంగా సత్కరించడం జరిగింది.తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని నలుదిశలా చాటిన మహనీయుడు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ సీర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా పండ్లు స్వీట్లు నర్సంపేట పట్టణంలో పంచడం జరిగింది..ప్రతి కార్యకర్తకు సభ్యత్వం రూపేన 5లక్షల ప్రమాద భీమా సౌకర్యం తెలుగుదేశం పార్టీ కల్పించినందున ఈ నెల 31 వరకు సభ్యత్వం నమోదు కార్యక్రమంను పొడిగించడం జరిగింది .కావున సభ్యత్వం చేసుకొని వారు 31 లోపు ఈ కింద ఉన్న ఐడీ ద్వారా చేసుకోగలరు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కొక్కు జంపయ్య ,కొత్త సురేష్ ,అల్లాడి వెంకట నారాయణ ,పంచమర్తి రామారావు ,తోట వెంకన్న ,మోతె సంపత్ రెడ్డి ,ఎం డీ నాజర్ ,బోడ రామారావు తదితరులు పాల్గొన్నారు .

ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన పొందడం ప్రతిఒక్కరి భాధ్యత


వరంగల్ జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ హవేలి రాజు





వరంగల్ (జనం రిపోర్టర్):వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం, లింగాపురం గ్రామ మహిళ సమఖ్య కార్యాలయంలో శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా వారి సహకారంతో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, రైతులకు, వ్యాపారులకు, యువకులకు, విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కార్యక్రమం శనివారం రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనియన్ బ్యాంక్ వరంగల్ జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ హవెలి రాజు, నర్సంపేట కెనరా బ్యాంక్ మేనేజర్ శ్రీధర్, మండల అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఈశ్వరయ్య విచ్చేసారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎల్.డి.ఏం. హవేలీ రాజు మాట్లాడుతు ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన పొందడం ప్రతిఒక్కరి భాధ్యత, బ్యాంక్ లో ఖాతా తీసుకోవడం మన హక్కు సంపాదించుకున్న డబ్బులను సురక్షితంగ పొదుపు చేసుకోవడం ద్వార ఆర్థికంగ అభివృద్ధి చెందడానికి ఎన్నో రకాల ఆదాయ మార్గాలు ఉన్నాయి. తస్మత్ జాగ్రత్త ప్రజలారా ముఖ్యంగ ప్రస్తుత నేటి సమాజంలో సైబర్ నేరగాళ్లు ఎక్కువయ్యారు. చాలా తెలివిగ అమాయకులను, యువకులను, విద్యార్థులతో పాటు మేదావులను సైతం బురిడికొట్టించి సులభంగా తమ ఖాతాల నుండి డబ్బును ఖాళీ చేస్తున్నారు. మీకు ఏ బ్యాంక్ నుండైన ఎలాంటి కాల్స్ రావు అలా వచ్చిన ఎలాంటి ఓ.టి. పి. నెంబర్ అడగరు అది కేవలం సైబర్ నేరగాళ్ల పనేనని గుర్తుంచుకోవాలి. లోన్ ఆప్ లంటు ఈ మధ్య కాలంలో స్మార్ట్ ఫోన్ ఉన్నవారికి పదే, పదె తారస పడుతున్నాయి అలాంటి ఆప్ లను ఎప్పుడు నమ్మకూడదు కాబట్టి అందరు ఆర్థిక అక్షరాస్యత పైన మరియు సైబర్ నెరల పైన తప్పకుండ అవగాహన కలిగి వుండాలి అని ఆయన అన్నారు. అనంతరం యూనియన్ బ్యాంక్ వరంగల్ జిల్లా ఎఫ్.ఎల్.సి. కో'ఆర్డనేటర్ భాస్కర చారి మాట్లాడుతు అందరు ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, సామాజిక భద్రత పథకాలైన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన మరియు ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సిబిల్ స్కోర్, సుకన్య సమృద్ధి యోజన, పి. ఎం. ఇ. జి. పి, ఎన్. బి. ఎఫ్. సి, ఫిక్సిడ్ /టర్మ్. డిపాసిట్ అకౌంట్స్, రిక్యూరింగ్ డిపాజిట్ అకౌంట్, కరెంట్ అకౌంట్స్, బి. ఎస్.బి.డి, టాక్స్ లిబిలిటీ ఆఫ్ ఎఫ్డి /ఆర్డి ఆకౌంట్స్, అకౌంట్ ఓపెనింగ్ అండ్ హౌ టూ దూ ట్రాన్సక్షన్స్, కే. వై. సి, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఇ-వాల్లేట్స్, యూ. పి. ఐ/ యూ. ఎస్. ఎస్. డి,/ఎ. ఇ. పి. ఎస్, లాకర్ ఫెసిలిటీ, లోన్ ఫెసిలిటీ, గవర్నమెంట్ స్కిమ్స్,సబ్సిడీ, గ్రీవెన్సీ రిడ్రస్స, ఆర్. బి - ఐ. ఒ. ఎస్, 2021, పేమెంట్స్ అండ్ సెటిల్మెంట్స్ ఇన్ ఇండియా, ఎన్. ఇ. ఎఫ్. టి, ఆర్. టి. జి. ఎస్, ఐ. ఎం. పి. ఎస్, బి. బి. పి. ఎస్, ఎన్.ఇ. టి. సి ఫాస్ట్ టాగ్ పథకాల పైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. అనంతరం నర్సంపేట బ్రాంచ్ కెనరా బ్యాంక్ మేనేజర్ శ్రీధర్ మరియు మండల అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఈశ్వరయ్య మాట్లాడుతు సైబర్ మోసాల పట్ల బ్యాంక్ ఖాతాదారులందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ శాఖ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 గుర్తుపెట్టుకోవాలని మరియు డబ్బు సంపాదించుకోవడం ఎంత ముఖ్యమో, దాచుకోవడం ఎంత ముఖ్యమో, కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని బ్యాంకు సంబంధిత ఓ.టీ.పీ, పిన్ మరియు వ్యక్తిగత అకౌంట్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని, లింకులను నొక్కడం ఫార్వర్డ్ చేయడము చెయ్యకూడదని, సోషల్ మీడియాలో వ్యక్తిగత పోస్టులు పెట్టేముందు చాలా వరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులు గోల్డెన్ అవర్ ని గుర్తుకు చేసుకొని వెంటనే 1930 నెంబర్ కి ఉచితంగానె కాల్ చేసి న్యాయం పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో సి.సి. శ్రీలత, వి. ఓ. ఎ. లు అనిత, శ్రీలత, సి.ఎ. అశోక్, రైతు సంఘం అధ్యక్షుడు సురేష్, కార్యదర్శి రాజు సభ్యులు ఉపేందర్, కుమారస్వామి, మల్లన్న సంస్థ ఫీల్డ్ కో'ఆర్డినేటర్ ఈదునూరి రమేష్, ప్రాజెక్ట్ కో'ఆర్డినేటర్ ముబీన్ ఖాన్, ఫీల్డ్ ఆఫీసర్లు కీర్తన, స్పందన, కళాకారులు రాజేందర్, సాంబరాజు మరియు పెద్ద ఎత్తున గ్రామ మహిళలు, రైతులు, యువకులు, విద్యార్థులు పాల్గన్నారు.

నంబూరులో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ ప్రారంభించిన డిప్యూటీ సీఎం పవన్.



పొన్నూరు (జనం రిపోర్టర్):ఆంధ్రప్రదేశ్ మహాకూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా పొన్నూరు నియోజకవర్గ పెదకాకాని మండలం నంబూరు గ్రామంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలుత దంపింగ్ యార్డ్ (చెత్త నుండి సంపద సృష్టించటం) దగ్గర మొక్కలను నాటి, చెత్త నుండి తయారు చేయు సంపద సృష్టించటం ఫోటో ఎగ్జిబిషన్ ను తిలకించారు. అనంతరం పారిశుధ్య కార్మికులను సన్మానం చేశారు. కార్యక్రమంలో పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్రకుమార్ పొన్నూరు నియోజవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త వడ్రణం మార్కండేయలు బాబు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పారిశుధ్యం పై అవగాహన కలిగి గ్రామ పట్టణాలలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం సమన్వయంతో చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గ్రామ వార్డు పారిశుధ్య కార్మికులకు వేతనం పెంచేందుకు ప్రభుత్వంతో చర్చించి చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల రాష్ట్ర,జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామం నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీల అనుబంధం కమిటీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

రైతు భరోసా, రేషన్ కార్డు ఎంక్వయిరీ చేస్తున్న బృందాలను ఆకస్మిక తనిఖీ చేసిన, పెద్దపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి,అంతర్గాం తాసిల్దార్ తూము రవీందర్ పటేల్.....



రామగుండం(జనం రిపోర్టర్):రామగుండం:జనవరి 18. అంతర్గాం మండల కేంద్రంలో ని ముర్ ముర్, ఆకెనపల్లి గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా, రేషన్ కార్డు సర్వే చేస్తున్న బృందాలను పెద్దపల్లి జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పెద్దపెల్లి రెవెన్యూ డివిజన్ అల్ అధికారి మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా రేషన్ కార్డుల ఎంక్వైరీ తప్పకుండా మండలంలోని ప్రతి గ్రామంలో ప్రతి వాడ వాడ తిరుగుతూ, ప్రజలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా పథకం వర్తిస్తుందా లేదా, రేషన్ కార్డు నూతనంగా అప్లై చేసుకున్న వారి పేర్లు నూతన లిస్టులో వచ్చాయా లేదా అని, ప్రతి ఇంటికి వెళ్లి తప్పకుండా సర్వే చేయాల్సిన బాధ్యత సర్వే చేసే బృందాలపై ఉందని, ఎవరైతే వారి విధులను వారు సక్రమంగా నిర్వహించకుండా, ప్రజలకు అందుబాటులో లేకుండా ప్రజలను ఇబ్బంది పెట్టిన విధంగా తెలిస్తే, తక్షణమే వారిపై తగిన చర్యలు తీసుకోబడునని పెద్దపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి తెలిపారు. వీరి వెంట అంతర్గాం తాసిల్దార్ తూము రవీందర్ పటేల్, పెద్దపల్లి అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ సర్వే ల్యాండ్ రికార్డ్ అధికారి శ్రీనివాస్ లు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంతర్గం రెవెన్యూ డిప్యూటీ తాసిల్దార్ సతీష్ రావు, మండల అగ్రికల్చర్ ఆఫీసర్, మండల సర్వేయర్ సురేష్,కృష్ణ. అంతర్గాం మండల గిర్దవార్లు శ్రీమన్, రమేష్, రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు రక్షణ చట్టం 2005 నల్లబెల్లి మండల ప్రధాన కార్యదర్శిగా గండు శ్రీనివాస్ యాదవ్ ఎన్నిక



వరంగల్ :(జనం రిపోర్టర్):సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ రాష్ట్ర కమిటీ సూచనల మేరకు నల్లబెల్లి మండల ప్రధాన కార్యదర్శిగా గండు శ్రీను యాదవ్ ను నియమించడం జరిగింది. ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ, డివిజన్ కమిటీ కు నా యొక్క కృతజ్ఞతలు. ఎన్నిక అనంతరం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడిపేల్లి సుధాకర్ మాట్లాడుతూ చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి. ముఖ్యంగా సహచట్టం గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. సహచట్టం ద్వారా ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం పొందవచ్చు. అని ప్రభుత్వ పథకాల కార్యక్రమంలో నిధులు వివరాలు ఖర్చుల వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత జవాబుదారితనం సాధ్యమవుతుందన్నారు. సమాచార హక్కు రక్షణ చట్టం సొసైటీ సహా చట్టం అమలుకు ప్రభుత్వం అధికారులతో కలిసి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగిలి మోహన్, డివిజన్ ప్రధాన కార్యదర్శి రోట్టే సురేష్, నల్లబెల్లి వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల పవన్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యాధికారి పై నిందారోపణలు తగదు. ముస్లిం పెద్దలు.



పొన్నూరు (జనం రిపోర్టర్):నిడుబ్రోలు ప్రభుత్వ వైద్యాధికారి పఠాన్ ఫిరోజ్ ఖాన్ పై పొన్నూరు బార్ అసోసియేషన్ సభ్యులు అక్రమ కేసు బనయించమని డిమాండ్ చేయటం అన్యాయమని పొన్నూరు ముస్లిం మైనారిటీ పెద్దలు ఖండించారు. శనివారం స్థానిక షాదీఖానాలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. గత నెలలో వైద్యశాలలో జరిగిన ఒక చిన్న ఘర్షణ పై వైద్యుడు ఫిరోజ్ ఖాన్ పై లేనిపోని ఆరోపణలు చేయడమే అక్రమ కేసు బనాయించమని పొన్నూరు పట్టణంలో గత పది రోజుల నుండి ఆందోళన చేపట్టటం విడ్డూరంగా ఉందని వారు పేర్కొన్నారు. మీరు ఉన్నత చదువులు చదివిన విద్యావంతులు, ఎవరికైనా అన్యాయం జరిగితే న్యాయం కోసం పోరాడే గౌరవ వృత్తిలో ఉన్న న్యాయవాదులు మంచి సమాజ నిర్మాణం కోసం పనిచేసే వారిలో మీది కూడా ఒక గౌరవమైన వృత్తిఅలాంటి వృత్తిలో ఉన్న మీరు వైద్య వృత్తిని అగౌరవపరిచి డాక్టర్ ఫిరోజ్ ఖాన్ పై అకారణ ఆరోపణలు చేయటం సమంజసం కాదని వారు హితవు పలికారు. ఆరోపణలు ఉంటే పోలీసులు న్యాయవాదులు తెలుసుకోవాలి కానీ వైద్యుడిపై ఆరోపణలు ఏమిటని వారు ప్రశ్నించారు. న్యాయ న్యాయాలపై విచారణ ఎస్పీ స్థాయిలో జరుగుతుందని న్యాయవాదులు ఈ విషయాన్ని గమనించాలని గుర్తు చేశారు. విచారణ అనంతరం ఎవరు దోషులు ఎవరు నిర్దోషులు తేలుతుందని ఇంతలోనే వైద్యుడిపై ఆరోపణలు తగదని వారు హెచ్చరించారు. సమావేశంలో పొన్నూరు ముస్లిం మైనార్టీ పెద్దలు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం సేవ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులుగా అంతర్గం తాసిల్దార్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు తూమ్ రవీందర్ పటేల్ ఏకగ్రీవ ఎన్నిక.....

- ట్రస్ట్ చైర్మన్ ఆంగోతు రవి వినాయక్....



రామగుండం(జనం రిపోర్టర్):రామగుండం:జనవరి 18. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గాం గ్రామంలో అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఆధ్వర్యంలో.... నూతనంగా కమిటీ సభ్యుల సమక్షంలో ట్రస్టు గౌరవ అధ్యక్షులుగా అంతర్గాం తాసిల్దార్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు తూమ్ రవీందర్ పటేల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని, ట్రస్ట్ చైర్మన్ ఆంగోత్ రవి నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ రవి నాయక్ మాట్లాడుతూ... ట్రస్ట్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షులుగా అంతర్గాం తాసిల్దార్ తూము రవీందర్ పటేల్ ను గౌరవ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నిక చేస్తూ, ఈ నూతన సంవత్సరంలో నూతనంగా మా సేవ ట్రస్ట్ మండలంలోని నిరుపేద కుటుంబంలోని మహిళల పెళ్లిలకు పుస్తెల మట్టెలు, చనిపోయిన వ్యక్తి కుటుంబానికి 25 కిలోల బియ్యం బ్యాగు ఇవ్వడం జరుగుతుందని, గత కొద్ది సంవత్సరాల నుండి మా ట్రస్టు యువకులను చెడు అలవాట్లకు లోని కాకుండా క్రీడ పోటీలు నిర్వహిస్తూ, పాఠశాలలోని విద్యార్థులకు స్పోర్ట్స్ కు సంబంధించి షూస్, టీషర్ట్స్, క్రీడా సామాగ్రి కూడా అందించడం జరిగింది. అలాగే రాబోయే కాలంలో మా సేవా ట్రస్టు మరెన్నో నూతన కార్యకలాపాలను చేపట్టబోతుందని, దానికి మండలంలోని యువకులు, ప్రభుత్వ అధికారులు, మద్దతు తెలుపుతూ, మా సేవ ట్రస్ట్ కు ప్రతి ఒక్కరు కూడా అందుబాటులో ఉంటూ వారి సేవలను అందించాలని, మొదటగా మా సేవా ట్రస్ట్ లోని కమిటీ సభ్యులు ట్రస్టు ముందుకెళ్లడానికి వారి వంతుగా, వారికి తోచిన విధంగా ఎంతో సహాయ, సహకారాలు అందిస్తున్నారని, కావున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు ట్రస్ట్ చైర్మన్ ఆంగోత్ రవి నాయక్ తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి అంతర్గాం తాసిల్దార్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు తూము రవీందర్ పటేల్ మాట్లాడుతూ... ఇంత మంచి ఆలోచనతో ట్రస్ట్ పెట్టి ఎంతోమంది యువకులకు, పేదలకు సేవా కార్యక్రమాలు చేస్తున్నటువంటి ట్రస్ట్ సభ్యులకు ప్రతి ఒక్కరికి నా వంతు ధన్యవాదాలు తెలుపుతున్నానని, అలాగే తనవంతుగా ట్రస్ట్ కు ఎలాంటి సహాయ సహకారాలు అందించడానికి అయినా ముందుంటానని అంతర్గం తాసిల్దార్, తెలంగాణ గెజిటెడ్ సంఘం అధికారుల జిల్లా అధ్యక్షులు తూము రవీందర్ పటేల్ తెలిపారు. అనంతరం ట్రస్ట్ సభ్యులు గౌరవ అధ్యక్షులుగా ఎన్నికైన తూము రవీందర్ పటేల్ ని శాలువలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో తూము రవీందర్ పటేల్, ట్రస్ట్ చైర్మన్ ఆంగోత్ రవి నాయక్ , ఉపాధ్యక్షులు సాయి కిరణ్, ప్రధాన కార్యదర్శి ఎనగందుల శ్రీకాంత్, క్యాషియర్ అప్పాల శ్రీకాంత్,ఆర్గనైజర్ కోల ప్రణీత్ గౌడ్, మాడ శ్రీకాంత్ రెడ్డి, మాడ అనిల్ రెడ్డి, సాయి, మండల నాయకులు మాడ నారాయణరెడ్డి, ఆంగోత్ శ్రీనివాస్, యువకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్టీఆర్ ఆశయ సాధనే కూటమి లక్ష్యం



రేపల్లె (జనం రిపోర్టర్):తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని కాపాడిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ స్థాపించి భావితరాలకు తెలుగు ఖ్యాతిని, కీర్తిని అందించి ఆదర్శంగా నిలిచారని చెప్పారు. ప్రతి పేదవానికి కూడు గుడ్డ, నీడ ఉండాలనే ఆశయంతో పార్టీని స్థాపించి మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా అభివృద్ధి చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు ఎన్టీఆర్ ఆశయాలను అమలు చేయడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యువనేత లోకేష్ పనిచేస్తున్నారని చెప్పారు. స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలు సాధించడమే ప్రభుత్వ ఆశయమన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని భావించి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహోన్నత వ్యక్తి అని కొనియాడారు ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ను తచ్చిద్ది భావితరాలకు మంచి చేసే పనిలో ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లాలని కోరారు కార్యక్రమంలో కృష్ణ డెల్టా ప్రాజెక్టు చైర్మన్ పంతాన్ని మురళీధర్ రావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గోడపాటి శ్రీనివాసరావు, మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్, టిడిపి నాయకులు వెనిగళ్ళ సుబ్రమణ్యం, జీవి నాగేశ్వరరావు, పట్టాభి రామారావు, తదితరులు పాల్గొన్నారు.





తెలుగువారి తేజం ఎన్టీఆర్



ఏలేశ్వరం(జనం రిపోర్టర్):తెలుగు జాతి ఉన్నంతవరకు డాక్టర్ నటరత్న ఎన్ టి రామారావు పేరు మారు మోగుతూనే ఉంటుందని ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి అన్నారు. ఈ మేరకు ఆయన ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని పెద్దనాపల్లి గ్రామంలో ఆయన నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ ఎన్టీఆర్ ను తెలుగుజాతి శక్తిగా అభివర్ణించారు. సినీ రంగంలోనూ రాజకీయాల్లోనూ తనదైన ముద్ర వేసుకున్న ఎన్టీ రామారావు సిరస్మరణీయుడని కొనియడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యులు టిడిపి జనసేన కార్యకర్తలు ఉన్నారు.

విశాఖ ఉక్కు అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం

రేపల్లె (జనం రిపోర్టర్):ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయడమే కూటమి ప్రభుత్వ ఆశయమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం నుండి కూటమి సర్కార్ రూ. 11,425 వేలకోట్ల రూపాయలకు నిధులు సేకరించడం ఆహ్వానించదగిన శుభపరిణామం అన్నారు. నష్టాల్లో ఉన్న విశాఖ ఉక్కు పరిశ్రమను గట్టెక్కించేందుకు ఆర్థిక సహాం చేసిన ప్రధాని మోదీకి మంత్రి అనగాని కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని వివరించారు. కేంద్ర సహకారంతో రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు డయాఫ్రమ్ వాల్ నిర్మాణం తిరిగి ప్రారంభమైందని చెప్పారు. నందమూరి తారక రామారావు ఆశయాలు నెరవేర్చేందుకు ఆనాడు తలపెట్టిన నదుల అనుసంధాన ప్రక్రియను కొనసాగించి రాష్ట్రాన్ని కరువు రహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారని చెప్పారు. బిజెపి పాలిత రాష్ట్రాల అభివృద్ధికి దీటుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు కూటమి సర్కార్ కృత నిశ్చయముతో పనిచేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ ఏర్పాటు, సూర్యఘర్ పథకం ద్వారా ఎస్సీ ఎస్టీలకు సబ్సిడీ ద్వారా సోలార్ ఎనర్జీ ఏర్పాటు కు ప్రభుత్వం చేతనందిస్తుందని తెలిపారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీలను నెరవేర్చే దిశగా కూటమి సర్కార్ అడుగులు వేస్తుందన్నారు వచ్చే విద్యా సంవత్సర నుండి ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు భూమి పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు భూమిని ఇచ్చేందుకు విధి విధానాలు రూపొందించింది అన్నారు. సంక్షేమం అభివృద్ధి ఆశయంగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు అనంతరం రూ. 60 లక్షల రూపాయల విలువచేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్టు చైర్మన్ పంతాని మురళీధరరావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్, మంత్రి వ్యక్తిగత సహాయకులు ధర్మతేజ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిటాల రవీంద్ర వర్ధంతికి మెగా రక్తదాన శిబిరం

రేపల్లె (జనం రిపోర్టర్):తెలుగుదేశం పార్టీ నాయకులు స్వర్గీయ పరిటాల రవీంద్ర వర్ధంతి ఈనెల 24వ తేదీన పట్టణంలో నిర్వహిస్తున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ పరిటాల యువసేన అధ్యక్షులు దండమూడి ధరణి కుమార్ ఆధ్వర్యంలో గత 18 సంవత్సరాలుగా పట్టణంలో పరిటాల రవీంద్ర జయంతి వర్ధంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారని చెప్పారు. ఇందులో భాగంగా మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రక్తదానం చేస్తూ ప్రజలు ప్రాణాలు కాపాడుతున్న పరిటాల యవ సైనికుల సేవలను కొనియాడారు. ఈనెల 24న జరిగే రక్తదాన శిబిరంలో పరిటాల యవసేన కార్యకర్తలు, టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో పరిటాల యువసేన అధ్యక్షులు దండమూడి ధరణి కుమార్, వేమూరి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శమూర్తి నాగేశ్వరరావు మానవత్వం చాటుకున్న కుటుంబీకులు వైద్యులు



ఏలేశ్వరం,(జనం రిపోర్టర్):కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామానికి చెందిన ఆడారి నాగేశ్వరరావు తన మరణానంతరం మరోకరికి కట్టి చూపును అందించాలని ఆక్షాంక్షతో తన నేత్రలను దానం చేశారు.నాగేశ్వరరావు కొంతకాలముగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. శనివారంఉదయం తన స్వగ్రామంలో మరణించారు. దీంతో రాజమహేంద్రవరంకు చెందిన రాధాకృష్ణ నేత్రాలయం ప్రతినిధులు ఆయన నేత్రాలను (కార్నియా) ను స్వీకరించారు. ఇంటి పెద్ద మరణాన్ని తట్టుకుని తండ్రి మాట ప్రకారం నాగేశ్వరరావు కుమారుడు,కోదలు మనుమలు పుట్టెడు దుఃఖాన్ని సైతం లెక్కచేయకుండా కళ్లను నేత్రాలయానికి దానం చేశారు. నేత్రదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు.వివేకానంద సేవసమితి అధ్యక్షుడు మైరాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ నేత్రదానము చేపట్టారు.

నేరాలకు పాల్పడితే దొరికిపోతామని భయం నిందితుల్లో ఉంటుంది....

నేరాల నియంత్రణలో సాంకేతిక అవసరాన్ని ప్రజలు గుర్తించి వినియోగించుకోవాలి.... పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్...



రామగుండం(జనం రిపోర్టర్):రామగుండం :జనవరి 18. ఇంటి స్మార్ట్ సెన్సార్ కోసం యాంటీ-థెఫ్ట్ అలారం లాక్, తలుపులు, కిటికీల కోసం మాగ్నెటిక్ యాంటీ-థెఫ్ట్ అలారం పై ప్రజలకు అవగాహన కల్పించి, నేరాల నియంత్రణ కోసం రామగుండం పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో రామగుండం పోలీస్ కమీషనర్ మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఇటీవల కాలంలో ఇంటి దొంగతనాలు పెరుగుతున్న నేపథ్యంలో ఇలాంటి లాక్స్ వినియోగించుకోవడం ద్వారా చోరీలను అదుపుచేయవచ్చని, రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ పేర్కొన్నారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విరివిగా అందుబాటులో ఉంది. చిన్న చిన్న వస్తువుల నుంచి పెద్ద వాటివరకు ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ డివైస్ పైనే ఆధారపడి ఉంటున్నాం. అనునిత్యం మన జీవన విధానంలో టెక్నాలజీ ఒక భాగంగా ఉంటుంది. సైరన్ అలారాలు మీ ఇంటిలోనికి ఎవరైనా చొ ర బ డ టా ని కి ప్రయత్నించినట్లయితే, వారి ప్రయత్నను ఆపే ఒక సమర్థవంతమైన నిరోధకం. అట్టి అలారం శబ్దం రావడం వలన చుట్టూ ప్రక్కల వారిని కూడా అలర్ట్ చేస్తుంది. తద్వారా దొంగతనం చేయడానికి వచ్చిన వ్యక్తి భయపడి తన ప్రయత్నం విరమించు కుంటాడు. నేరాల నియంత్రణలో సాంకేతికత అవసరాన్ని ప్రజలు గుర్తించి, వినియోగించుకోవాలి. ఇంటికి తాళాలు వేసి బయటకు, ఊర్లకు వెళ్లే వారంతా గృహాల కోసం యాంటీ థెఫ్ట్ అలారం లాక్, తలుపులు, కిటికీలపై మాగ్నెటిక్ యాంటీ థెఫ్ట్ అలారం పరికరాల సేవలను ఉపయోగించుకోవాలి. తద్వారా చోరీలకు పాల్పడే నిందితుల ప్రయత్నం ను విరామించుకొనేలా ఆకస్మికంగా వాటి నుండి వచ్చే అలారం శబ్దంతో భయం కలిగేలా చేయడం జరుగుతుందని అన్నారు. డోర్ అలారాలు చాలా ప్రభావవంతమైన గృహ భద్రతా పరికరాలు, ఎవరైనా మీ ఇంటి తలుపులు తెరిస్తే లేదా తెరవడానికి ప్రయత్నించినప్పుడు అలారం సౌండ్ తో హెచ్చరిస్తాయి. మీరు మీ ఇంటిలోని అన్ని డోర్‌లకు (గ్యారేజ్ డోర్స్, సైడ్స్,లాక్ డోర్స్, గ్లాస్ గార్డెన్ డోర్స్, సెల్లార్ డోర్స్, సేఫ్ డోర్స్, కార్యాలయాలు, గిడ్డంగులు ,కర్మాగారాలు వంటి పారిశ్రామిక ప్రాంతాలు, నివాస గృహాలు, గ్యారేజీలు, దుకాణాలు, రెస్టారెంట్లు , హోటళ్లతో సహా వాణిజ్య ప్రాంగణాలు, ఏదైనా నిల్వ ఉంచే సౌకర్యాలు ఉన్న ప్రాంతం లో మొదలైనవి) డోర్, విండో అలారాలను అటాచ్ చేసుకోవచ్చు. అదేవిదంగా మీ ఇంటి చుట్టూ ఉన్న గ్రౌండ్ ఫ్లోర్ కిటికీలపై విండో అలారాలు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. ఈ అలారం సెక్యూరిటీ గ్యాడ్జెట్ అలారం సిస్టమ్, బజర్, బ్యాటరీ లు లభిస్తాయి. దీనిని ఎలా ఉపయోగించాలి అనేది సొంతంగా యూట్యూబ్‌లో వీడియోలు చూసి తెలుసుకోవచ్చు అన్నారు. దీని బజర్ ఏకంగా 105 నుండి 110 వరకు డీబీతో మోగుతుంది. చాలా దూరం వరకు ఈ సౌండ్ స్పష్టంగా వినిపిస్తుంది. దీంతో ఎవరైనా లాక్ ,డోర్,విండో తెరిచే ప్రయత్నం చేస్తే వెంటనే అక్కడి నుంచి పారిపోయే పరిస్థితి ఉంటుంది. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి తదితర ఈ కామర్స్ సైట్స్‌లో ఈ యాంటీ థెఫ్ట్ అలారం లు అందుబాటులో ఉన్నాయి. ధర విషయానికొస్తే కంపెనీ బట్టి రూ. 300 నుంచి రూ. 500లో ఈ గ్యాడ్జెట్స్ అందుబాటులో ఉన్నాయి.ఈ మీడియా సమావేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, సిసిఆర్ బి ఇన్స్పెక్టర్ సతీష్, ఆర్ఐ దామోదర్, పాల్గొన్నారు.



మరణం లేని జననం ఎన్టీఆర్ ... బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి...



విజయవాడ..(జనం రిపోర్టర్): ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా బిజెపి ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి విజయవాడలోని ఎన్టీఆర్ సర్కిల్లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఎన్టీఆర్ ఏ రంగంలో ఉన్న ఆ రంగానికి వన్నెతెచ్చిన వ్యక్తి, చిత్ర రంగంలో కేవలం రంగులు వేసే వారికి మాత్రమే గుర్తింపు ఉండేది, కానీ ఎన్టీఆర్ గారు సినీ రంగంలోకి అడుగు పెట్టిన తర్వాత సినీ చరిత్రకి కొత్త గుర్తింపు తెచ్చారు. అలాగే రాజకీయాల్లో కూడా తనకంటూ ఒక కొత్త చరిత్ర లిఖించారు, మహిళల కోసం అనేక సంస్కరణలు తీసుకొచ్చిన మహానుభావుడు ఎన్టీఆర్, పేదల కోసం రెండు రూపాయల కిలో బియ్యం జనతా వస్త్రాలు , మాండలిక వ్యవస్థను తీసుకొచ్చారు ఆంధ్రులకు ప్రత్యేక గుర్తింపు ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని తెచ్చిన వ్యక్తి నందమూరి తారక రామారావు జన్మజన్మలకి ఆయనకే కూతురుగా పుట్టాలని కోరుకుంటున్నాను, ఆయన ఆశల కోసం అహర్నిశలు కృషి చేస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, కూలవల్లి గణేష్ మాదాల రమేష్, బోధనశెట్టి నాగేశ్వరరావు బిజెపి కార్యకర్తలు డివిజన్ నాయకులు పాల్గొన్నారు...

గ్రామసభల ద్వారా పథకాలకు అర్హుల తుది జాబితా ఎంపిక.... పాలకుర్తి మండలం జిడి నగర్ లో పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...




రామగుండం:(జనం రిపోర్టర్):రామగుండం:జనవరి 18. పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం జీడి నగర్ లో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పర్యటించి మాట్లాడుతూ... గ్రామ సభల ఆమోదం తోనే ప్రభుత్వం చేపట్టబోయే 4 కార్యక్రమాలకు తుది అర్హుల జాబితాను ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాలకుర్తి మండలం జీడి నగర్ గ్రామంలో జరుగుతున్న రేషన్ కార్డ్, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సర్వే పనులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ...



పథకాలకు లబ్ధిదారుల ఎంపిక సర్వే త్వరగా పూర్తి చేసి, గ్రామ సభలలో రైతు భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, వంటి పథకాల అర్హుల జాబితా వివరాలను ప్రదర్శించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామసభల ఆమోదం తోనే తుది అర్హుల జాబితా రూపొందించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాలలో వ్యవసాయ యోగ్యం కాని భూములను మాత్రమే రైతు భరోసా జాబితా నుంచి తొలగించాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు.2023-24 సంవత్సరంలో ఉపాధి హామీ కింద 20 రోజులు పని చేసి ఎటువంటి భూమి లేని రైతు కూలీల కుటుంబాలను, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి ఎంపిక చేయాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మొదటి దశలో అత్యంత పేదలకు అవకాశం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు.రేషన్ కార్డులకు సంబంధించి ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ స్థితిగతులను పరిశీలించి, అర్హులకు రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష , పాలకుర్తి తహసీల్దార్ జ్యోతి, ఎంపిడిఓ పూర్ణ చందర్ రావు సం

ప్రజా సేవకుడు డాక్టర్ విజయబాబు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఉమ్మిడి వెంకట్రావు





ఏలేశ్వరం,(జనం రిపోర్టర్):ఏలేశ్వరం పర్యావరణ పరిరక్షణ కమిటీ అధ్యక్షులు.డాక్టర్. సఖిరెడ్డి విజయబాబు కి 72 వ జన్మదిన సందర్భంగా కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఉమ్మిడి వెంకట్రావ్ వారి అనుచరులతో కలిసి డాక్టర్. విజయ బాబు.ని పూల మాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేటి అనిల్ కుమార్ , సిరిపురపు బాబీ, దొంతంశెట్టి చంద్ర శేఖర్, పలివెల మల్లేశ్వరరావు , పెదిరెడ్డి వీరబాబు , కల్లపల్లి గంగబాబు మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

విజయం సాధించిన జీడి పిక్కల ఫ్యాక్టరీ కార్మికులు జే.సి.ఎల్ సమక్షంలో ఫుల్ అండ్ ఫైనల్ సెటిల్మెంట్




ఏలేశ్వరం,(జనం రిపోర్టర్):ఏలేశ్వరం మండలం, చిన్నింపేట గ్రామం నందుగల ఇంటర్ స్నాక్స్ క్యాష్యు ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమను శాశ్వతంగా మూసేస్తున్నట్లు యాజమాన్యం ప్రకటించడంతో అందులో పని చేస్తున్న 409 మంది కార్మికులు సిఐటియు అండతో పరిశ్రమను తెరిపించాలని లేనిపక్షంలో కార్మికులకు మెరుగైన ఆఖరి పరిష్కారం అందించాలని కోరుతూ చేసిన 63 రోజుల పోరాటం విజయవంతమైనదని సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దువ్వ శేషబాబ్జి, చెకల రాజకమార్, జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు రొంగల ఈశ్వరరావు పత్రికా ప్రకటన విడుదల చేశారు. వివరాల్లోకెళ్తే థాయిలాండ్ యాజమాన్యానికి చెందిన ఇంటర్ స్నాక్ పరిశ్రమకు కావలసిన ముడిసరుకు ఎగుమతులు ఆఫ్రికా దేశాలు నిషేధించడం, కోవిడ్ తరువాత అమ్మకాలు పడిపోవడంతో పరిశ్రమను శాశ్వతంగా మూసేస్తున్నామని ప్రకటించడంతో 409 మంది



కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయి. కంటితుడుపు పరిహారంతో కార్మికులను వదిలించుకుందామని యాజమాన్యం ప్రయత్నించడంతో సిఐటియు అండతో కార్మికులు పోరుబాట పట్టారు. ఈ పోరాటానికి నాయకత్వం వహిస్తున్న సిఐటియు వర్కింగ్ కమిటీ సభ్యుడు రొంగల ఈశ్వరరావు మరియు పరిశ్రమ నాయకుడు అనిశెట్టి వీరబాబులపై కేసులు పెట్టి నీరుగార్చేందుకు ప్రయత్నించినా కార్మికులు పట్టుదలతో పోరాడి నిర్భంధాన్ని ఎదుర్కొని విజయం సాధించారని తెలిపారు. 63 రోజుల సుదీర్ఘ పోరాటంతో యాజమాన్యం దిగిరాక తప్పలేదన్నారు. ఇండస్ట్రియల్ డిస్ప్యూట్ యాక్ట్ మరియు పేమెంట్ ఆఫ్ గ్రాడ్యుటి యాక్ట్ ప్రకారం కార్మికులకు చెల్లించే క్లోజర్ బెనిఫిట్, గ్రాడ్యుటిలకు అదనంగా కార్మికులు సర్వీసుకు సంవత్సరానికి 20 రోజులు వేతనాన్ని చెల్లించేందుకు యాజమాన్యం అంగీకరించింది. వీటితోపాటు 2015 నుండి 2018 వరకు 4 సంవత్సరాలు ఎగవేసిన ఆర్జిత సెలవుల పరిహారం 60 రోజుల వేతనాన్ని కార్మికులు సాధించుకున్నారు. చట్ట ప్రకారం గ్రాడ్యుటీ వర్తించని 160 మంది కార్మికులకు రెగ్యులర్ కావడానికి ముందు పనిచేసిన కాంట్రాక్టు పిరియడ్ని కూడా లెక్కించి గ్రాడ్యుటీ చెల్లించేందుకు జేసీఎల్ సమక్షంలో ఒప్పందం కుదిరిందని తెలిపారు. నోటిస్ పీరియడ్ మూడు నెలలకు పూర్తి వేతనం మరియు బోనస్ చెల్లించేలా మరియు పరిశ్రమను తిరిగి ప్రారంభిస్తే రిట్రీస్మెంట్ చేసిన కార్మికులకే ప్రధమ ప్రధాన్యత ఇచ్చేలా రాతపూర్వక ఒప్పందం చేసినట్లు ప్రకటించారు. ఈ పోరాటం విజయవంతానికి సహకరించిన జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ కి, జేసిఎల్ రాణి కి, డిసిఎల్ పొలిశెట్టి శ్రీనివాస్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసారు. సిఐటియు అనుబంధ ప్రజా సంఘాల నాయకులకు, లాయర్ల సంఘ నాయకులకు, స్థానిక ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు విప్లవ అభినందనలు తెలిపారు.

చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి :నవాబుపేట్ (జనం రిపోర్టర్):ప్రజా సమస్యలపై నిక్కచ్చిగా వార్తలు రాస్తూ ప్రజల మన్ననలను పొందుతున జనం దినపత్రిక 2025 క్యాలెండర్ ను శనివారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య స్వగ్రామం చించల్ పేట్ ఆయన నివాసంలో ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి అక్షరం ప్రజలపక్షం, ప్రజలకొరకు అనే నినాదంతో జనం దినపత్రిక విజయవంతంగా ప్రజల గొంతుకును వినిపిస్తుందని, ప్రభుత్వం –ప్రజలకు మధ్య వారధిగా పత్రికలని, ప్రభుత్వం ప్రవేశపెట్టె సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు చేరవేయడంలో వాటి పాత్ర కీలకమని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో నవాబు పేట్ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ రాథోడ్ గీతాసింగ్, డైరెక్టర్లు ఎండి ఖాధీర్, కందడ నర్సింహా రెడ్డి,తలారి కుమార్, చిట్టెపు రాజశేఖర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, కౌకుంట్ల వెంకటేశం, బలరాం,లింగయ్య,అంజయ్య,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ములుకుదురులో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమం.



పొన్నూరు(జనం రిపోర్టర్):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వచ్ఛభారత్ – స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా శనివారం పొన్నూరు మండల పరిధి ములుకుదురు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మండల తహసిల్దార్ మహమ్మద్ జియావుల్ హక్, ఎంపీడీవో చంద్రశేఖర రావు సంయుక్తంగా ప్రారంభించారు. స్వచ్ఛత కార్యక్రమములో భాగంగా గ్రామంలో వీధులను శుభ్రపరిచి పిచ్చి మొక్కలు, ముళ్ళపోదలను తొలగించారు. స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమం యొక్క ప్రాధాన్యతను గ్రామ ప్రజలకు వివరించారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గ్రామములో ఎటువంటి వ్యర్థాలను వేయరాదని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ,గ్రీన్ అంబాసిడర్, గ్రామం అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

తెలుగు జాతి హృదయాలలో ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలుస్తారు. విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య.







పొన్నూరు (జనం రిపోర్టర్):తెలుగు జాతి హృదయాలలో ఎన్టీఆర్ ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచే ఉంటారని విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్‌యూనివర్సిటీలోని ఎన్టీఆర్ లైబ్రరీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ సంక్షేమ కార్యక్రమాలు, మహిళలకు సమాన అవకాశాలు, విద్య, ఆరోగ్యం వంటి రంగాలలో ఆయన ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని కొనియాడారు. ఎన్టీఆర్ గారు తెలుగు సినీ పరిశ్రమలో ఒక గొప్ప నటుడిగా ప్రతి పాత్రలో జీవం పోసి, ప్రేక్షకుల మనసు గెలుచుకున్నారన్నారు. ప్రజలతో కూడా ఆయనకున్న అనుబంధం ప్రత్యేకమని, అందరూ ప్రేమించే నాయకుడిగా ఎదిగారని వెల్లడించారు. తన రాజకీయ జీవితం ప్రారంభించిన తర్వాత ఎన్టీఆర్ గారు ప్రజల సమస్యలు అర్థం చేసుకుని సమర్థ నాయకుడిగా నిలిచారన్నారు. ఆయన నిరంతరం కృషి చేస్తూ తనను తాను అభివృద్ధి చేసుకోవడం ద్వారా మరెందరికో ప్రేరణగా నిలిచారన్నారూ సినిమాల ద్వారా సామాజిక సందేశాలు అందిస్తూ ప్రజల మధ్య చైతన్యం కలిగించారని, తెలుగు భాషను, సంస్కృతిని ప్రపంచానికి పరిచయం చేయడంలో ఎన్టీఆర్ గారి పాత్ర, కృషి అపారమైనదన్నారు. ఎంతటి స్థాయికి చేరుకున్నా.. తనలో వినయాన్ని, వినమ్రతను ఎప్పుడూ కోల్పోలేదని, తన వ్యక్తిగత జీవితంలో, రాజకీయాల్లో, ప్రజలకు సేవ చేసే దృక్పథం ఆయనను ప్రత్యేక వ్యక్తిగా నిలబెట్టిందన్నారు. తన జీవితం, కృషి మరియు విజయాలు ఎందరికో స్ఫూర్తిని నింపుతాయన్నారు. ఆయనకు నివాళిగా విజ్ఞాన్స్ యూనివర్సిటీలో లైబ్రరీకు ఎన్టీఆర్ పేరునే పెట్టామన్నారు. లైబ్రరీలో దాదాపు రూ.10 కోట్లు విలువ చేసే పుస్తకాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు నిరంతరం అందుబాటులో ఉంచామన్నారు. ఆయన నేడు మన మధ్య లేనప్పటికీ వారు చేసిన కృషి, ప్రజలకు ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరువలేమన్నారు. అనంతరం ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని నిర్వహించిన పోటీలలో సత్తాచాటిన విద్యార్థులకు పుస్తకాలను అందజేసారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగిలో ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి కార్యక్రమం ఎన్టీఆర్ ఆంధ్ర రాష్ట్రానికి అందించిన సంక్షేమ ఫలాలు చిరస్మరణీయం



రాజవొమ్మంగి, (జనం రిపోర్టర్):అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలోని స్థానిక అల్లూరి సెంటర్ వద్ద ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి తెదేపా శ్రేణులు పూలమాలలు వేసి నివాళులర్పించారు తెదేపా పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు,అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు రెండు నిమిషాలు మౌనం పాటించారు ఈ వర్ధంతి కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ గొల్లపూడి పెద్దిరాజు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ఎన్టీఆర్ ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేసారని కిలో 2 రూపాయలు బియ్యం,గిరిజనులకు జీడిమామిడి తోటలు పెంపకం, పేదలకు ఇండ్లు ఇలా ఎన్నో పథకాలు అమలు చేసి అన్ని వర్గాల ప్రజల గుండెల్లో చిరస్మరణీయమైన నేతగా నిలిచిపోయాయని కొనియాడారు ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంటు ఉపాధ్యక్షులు దంతులూరి శివాజీ రాజు,జెట్టి అప్పారావు,ముప్పన సావిత్రి,మరిచర్ల శ్రీనివాస్,చెక్కా లోవరాజు,మరిచర్ల గోపి,ముప్పన మోహన్,చీడిపల్లి అప్పారావు,నక్కా రాజు,అడిగర్ల నాగరాజు,జెట్టి మధు శేఖర్,అద్దేపల్లి చిన్నారావు తదితరులు పాల్గొన్నారు

అక్రమంగా ఇసుక, ఎర్రమట్టి రవాణా చేస్తున్నా వారిపైన జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు. - జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిది(జనం రిపోర్టర్):టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు, ఎస్సై ప్రశాంత్ వర్ధన్ మరియు టీం అధికారులు జిల్లాలో అక్రమంగా ఇసుక, ఎర్రమట్టి రవాణా చేస్తున్నా 8 మందిని అదుపులోకి తీసుకోని మూడు ఇసుక ట్రాక్టర్లు, ఎర్రమట్టి తరలిస్తున్నా మూడు టిప్పర్ లు, ఒక జేసీబీ, ఒక కార్ మరియు 4 సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకొని వారిపైన ఆయా పోలీస్ స్టేషన్స్ పరిధిలలో కేసులు నమోదు చేయడం జరిగింది అని జిల్లా ఎస్పీ తెలియజేయడం జరిగింది. అట్టి వివరాలు.....వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ధన్నారం గుట్ట నుండి ఎర్రమట్టిని తరలిస్తున్నా 5గురు వ్యక్తులను అదుపులోకి తీసుకోని మూడు ఎర్రమట్టి లోడ్ చేసిన టిప్పర్ వాహనాలు, ఒక జేసీబీ, ఒక కార్, 4 సెల్ ఫోన్లు వారి నుండి స్వాధీనం చేసుకొని వారిపైన వికారాబాద్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది.తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ట్రాక్టర్ మరియు యాలల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు ట్రాక్టర్ లు అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా టాస్క్ ఫోర్స్ అధికారులు పట్టుకొని ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకోని వారిపైన ఆయా పోలీస్ స్టేషన్స్ పరిధిలలో కేసు నమోదు చేయించడం జరిగింది అని జిల్లా ఎస్పీ గారు తెలియజేయడం జరిగింది. జిల్లా లో పిడిఎస్ బియ్యం, ఇసుక, ఎర్రమట్టి, మోరం అక్రమ రావణాలు చేసిన, చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.ఇట్టి కార్యకలాపాలకు పాల్పడిన, ప్రోత్సహించిన ఎంతటి వారు అయిన ఉపేక్షించేది లేదని,జిల్లాలో ఎవరైనా చట్టవ్యతిరేఖ, అసాంఘిక కార్యకలాపాలు పాల్పడిన, అక్రమంగా రావణాలు జరిపిన జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారి ఆంజనేయులు సెల్ నెంబర్ 8712670022 ద్వారా సమాచారం అందించాలని ఎస్పీ తెలిపినారు.

వనపర్తి జిల్లా, జనం న్యూస్ శ్రీరంగాపూర్ మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే.!



(జనం రిపోర్టర్): ఈరోజు శ్రీరంగాపూర్ మండలం లో గల తాటిపాములలో అదనపు తరగతి గదుల శంకుస్థాపన, కంబలాపూర్ లో నూతన సిసి రోడ్ భూమి పూజ , వెంకటాపూర్ లో నూతన సిసి రోడ్డు భూమి పూజ ,శేరుపల్లి లో నూతన సీసీ రోడ్డు భూమి పూజ మరియు శ్రీరంగాపూర్ లో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలకు కాంపౌండ్ వాల్ నిర్మాణ భూమి పూజ లు ఈరోజు మండలంలో పర్యటించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి గారు మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు మరియు భూమి పూజలు చేయడం జరిగింది. తదనంతరం శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి గారు అన్ని గ్రామాల కార్యకర్తలతో కలిసి వారి వారి సమస్యలు అడిగి తెలుసుకుని తొందరలోనే వీటిని పరిష్కరిస్తాను అని హామీ ఇచ్చారు.అలాగే కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ... ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ప్రతి కార్యకర్తలకు అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి రాములు యాదవ్, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు రాజా గౌడ్, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు %జు% కురుమన్న, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న, మండల కాంగ్రెస్ నాయకులు సయ్యద్ వాయిద్దీన్, తాటిపాముల వెంకటయ్య నాయుడు, శేరుపల్లె మేకల వెంకటయ్య యాదవ్, నాగరాజు సాగర్, నాగరాల శివ, పెబ్బేరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కే వెంకటేష్ నాయక్, మరియు మండల ప్రభుత్వ అధికారులు, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్పీకర్ చేతుల మీదుగా ప్రజాదర్బార్ క్యాలండర్ ఆవిష్కరణ..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్):తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా ప్రజాదర్బార్ దిన పత్రిక 2025 క్యాలండర్ ఆవిష్కరణ వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ప్రజలకు,అధికారులకు ,ప్రభుత్వానికి వారధిగా ఉండాలని చెప్పారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చెరవేయాలని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు.ఈ క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ పట్టణ అధ్యక్షులు అర్ద సుధాకర్ రెడ్డి , వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్ల పల్లి రమేష్ కుమార్ , కాంగ్రెస్ నాయకులు చామల రఘుపతి రెడ్డి ,రంగరాజు ,శ్రీనివాస్ ముదిరాజ్ ,ప్రజాదర్బార్ దిన పత్రిక జిల్లా ప్రతినిధి సుద్దగల్ల వెంకటేష్ తదితరులు ఉన్నారు.

ఎన్టీఆర్ ఆశయ సాధనలో అనుక్షణం పనిచేస్తాం : ఏపీ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



ఎన్టీఆర్ జిల్లా, (జనం రిపోర్టర్):నందిగామ, జనవరి 18:ఎన్టీఆర్ ఆశయ సాధనలో అనుక్షణం పనిచేస్తామని ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన.. మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. స్థానిక రైతుపేట పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన లెజెండ్రీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ క్రమంలో మాట్లాడుతూ, "సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు అన్న సూక్తిని.. తొలిసారి రాజకీయాలకు పరిచయం చేసిన మానవతావాది ఎన్టీఆర్ అని తెలిపారు. నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన.. మహనీయుడు ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాలవారికి రాజ్యాధికారంలో.. భాగస్వామ్యం కల్పించిన సమతావాది. ఎన్టీఆర్ అని ఆ మహనీయుని ఆశయ సాధనలో అనుక్షణం పనిచేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

19 డి కెనాల్ నీటి విడుదల గురించి అభ్యర్థన.





పెబ్బేరు మండల (జనం రిపోర్టర్):పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా మండలానికి విచ్చేసిన గౌరవ శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గారికి 19కేనాల్ నీటి విడుదల గురించి తోమాలపల్లి మరియు రాంపూర్ గ్రామ ప్రజల అభ్యర్థన మేరకు గౌరవ గారితో మాట్లాడుతున్న తోమాలపల్లి మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ గారు మరియు ఆయా గ్రామాల రైతులు మండల నాయకులు పాల్గొనడం జరిగింది

పలు కుటుంబాలను పరామర్శించిన వైసీపీ నేత అంబటి.







పొన్నూరు (జనం రిపోర్టర్):గుంటూరు జిల్లా పొన్నూరు మండల పరిధిలో పలు గ్రామాలకు చెందిన వైఎస్ఆర్సిపి కార్యకర్తల కుటుంబాలను శనివారం పొన్నూరు నియోజకవర్గం వైయస్సార్ పార్టీ సమన్వయకర్త అమ్మటి మురళీకృష్ణ పార్టీ శ్రేణులతో కలిసి పరామర్శించారు. తొలుత ఇటీవల మండల పరిధిలోని మాచవరం గ్రామంలో హత్యగావించబడిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త దేవరాజు కుటుంబాన్ని ఆయన పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. దోషులకు శిక్ష పడే విధంగా పార్టీ అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. అనంతరం గాయం వారి పాలెం గ్రామానికి చెందిన మామిళ్ళపల్లి రమేష్ కుమారుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన సందర్భంలో వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ధైర్యాన్ని ఇచ్చారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చి తమ వంతు సాయం అందించే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమాలలో పొన్నూరు ఎంపీపీ భవనం పద్మలీలతో పాటు పలువురు పట్టణ మండల వైయస్సార్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య.







పొన్నూరు (జనం రిపోర్టర్):వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న దుర్ఘటన గుంటూరు జిల్లా చేబ్రోలు కొమ్మమూరి కాలువ సమీపంలో శనివారం వెలుగు చూసింది. స్థానిక పోలీసులు, రెవెన్యూ అధికారుల సమాచారం మేరకు గుంటూరు పట్టణం శ్యామల నగర్ 12వ లైన్ కు చెందిన సంతోష్ కుమార్ (27) పదో తరగతి వరకు విద్యను అభ్యసించాడు. ఖాళీగా ఉండడం తలపెట్టిన పనులు సత్ఫలితాలు ఇవ్వకపోవడంతో మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకుంటున్నట్లు మృతుడు సంతోష్ కుమార్ సూసైడ్ లెటర్లో తెలిపాడు. పోలీస్ ప్రాథమిక దర్యాప్తు అనంతరం కుటుంబ సభ్యుల సమక్షంలో సంతోష్ కుమార్ మృతదేహాన్ని శవ పంచనామా నిమిత్తం గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రికి తరలించారు. చేబ్రోలు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామాల్లో చెత్త చెదారాలు లేకుండా చూడాలి.



మొగల్తూరు,(జనం రిపోర్టర్): గ్రామాల్లో సంపూర్ణ పారిశుద్య సాధనకు. గ్రామాభివృద్ధికి సహకరించాలని జిల్లా పంచాయతీ ఉప అధికారి జ్యోతిర్మయి కోరారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా శనివారం మొగల్తూరులో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తడి, పొడి చెత్తను వేరువేరుగా అందించాలన్నారు. గ్రామాల్లో చెత్తను తొలగించి పరిశుభ్రతను మెరుగుపర్చేలా చేసే బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రతీ నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతీ గ్రామంలోనూ అవగాహన ర్యాలీలు, సదస్సులు నిర్వహించి తడి, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించేలా గ్రామస్థులకు అవగాహన కల్పించేలా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈసందర్భంగా స్థానిక పంచాయతీ కార్యాలయం నుండి ప్రారంభమైన అవగాహనా ర్యాలీ గ్రామంలోని ప్రధాన వీధులగుండ సాగి స్థానిక రిలయన్స్ స్మార్ట్ పాయింట్ వద్ద మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్ త్రిశూల పాణి, గ్రామ కార్యదర్శి ముచ్చర్ల నాగేశ్వరరావు, సచివాలయ కార్యదర్శులు గంటా సుబ్బారావు, శ్రీనివాస్ పంచాయతీ సచివాలయాల సిబ్బంది పాల్గొ న్నారు.

త్వరలో రెవెన్యూ డివిజన్ గా పెబ్బేరు



(జనం రిపోర్టర్):మరి కొద్దిరోజుల్లో పెబ్బేరు మున్సిపాలిటీ రెవెన్యూ డివిజన్ గా మారనుందని దానికి సంబంధించి త్వరలోనే ప్రభుత్వం జీవోను విడుదల చేయనుందని తెలిపిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శనివారం ఆయన శ్రీరంగాపూర్, పెబ్బేరు మండలాల్లో పర్యటించి వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు ముందుగా శ్రీరంగాపూర్ మండలం తాటిపాముల గ్రామంలో రూ.70 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. రూ.18 లక్షల వ్యయంతో పాఠశాలలో అదనపు గదుల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. కంబాళాపూర్, షేరుపల్లి, వెంకటాపూర్ గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. శ్రీరంగాపూర్ మండలకేంద్రం నుంచి రంగవరం నుంచి ఫార్మేషన్ రోడ్డు నిర్మాణ పనులు, కేజీబీవీ స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం పెబ్బేరు మున్సిపాలిటీలో ఇటీవల ప్రారంభమైన రోడ్డు విస్తరణలో భాగంగా డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించారు. పట్టణంలోని 1వ వార్డులో ఆర్వో ప్లాంటును ప్రారంభించారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని పీహెచ్సీ ముందు కొత్తగా నిర్మించిన షాపింగ కాంప్లెక్స్ ను, సెంట్రల్ లైటింగ్ సిస్టం, స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్లను, సుభాష్ చౌక్ నుండి పీజేపీ కెనాల్ వరకు రోడ్డు, డివైబర్ట నిర్మాణ పనులను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డితో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ.. జనవరి 26 గణతంత్ర దినోత్సవ నాటి నుంచి మరో నాలుగు పథకాలను అమలు చేస్తున్నామని రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇల్లు లేని నిరుపేదలకు అందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వబోతున్నామని చెప్పారుత్వరలోనే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకంలో భాగంగా తులం బంగారం, మహిళలకు రూ.2500 భృతి , రూ. 4000 పెన్షన్ అమలు చేస్తామని చెప్పారు. అదేవిధంగా త్వరలో తాటిపాముల గ్రామ శివారులోనే ఒక పెద్ద ఇండస్ట్రియల్ రాబోతుందని, వనపర్తి నియోజకవర్గానికి స్పోర్ట్స్ స్కూల్, పెబ్బేరు పట్టణంలోని పీహెచ్సీ స్థానంలో 30 బెడ్ హాస్పిటల్ నిర్మాణానికి ఈ నెల 23న హెల్త్ మినిస్టర్ దామోదర రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేయనున్నారని చెప్పారుకార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ కరుణశ్రీ, వైస్ ఛైర్మన్ కర్రెస్వామి, కౌన్సిలర్లు అక్కమ్మ, పార్వతి, సుమతి, పద్మ, ఎల్లస్వామి, చిన్నఎల్లా రెడ్డి, పెబ్బేరు ఏఎంసీ ఛైర్పర్సన్, వైస్ ఛైర్మన్ ప్రమోదిని రెడ్డి, విజయవర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నేతలు రాములు యాదవ్, శ్రీహరి రాజు, నరేందర్ రెడ్డి, పార్వతమ్మ, వెంకటయ్య, బీరం రాజశేఖర్ రెడ్డి, వాసుదేవారెడ్డి, దయాకర్ రెడ్డి, రంజిత్ కుమార్, దిలిప్ కుమార్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో

వికారాబాద్ జిల్లాలో :విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. జనవరి ఒకటవ తేదీ నుండి 31 జనవరి వరకు జరిగే మాసోత్సవాలలో భాగంగా వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నది. వాటిలో భాగంగా జిల్లావ్యాప్తంగా వాహన చోదకులకు రోడ్డు భద్రతా నియమాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ జిల్లా రవాణా శాఖ అధికారి వెంకట్ రెడ్డి ..!!









వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్)దేశంలో గత ఏడాది సగటున 5 లక్షల మంది రోడ్డు ప్రమాదాలకు గురి కాగా, అందులో 1.70 లక్షలమంది, రాష్ట్రంలో 6000 మంది ప్రమాదాల వలన చనిపోవడం జరిగిందని ఆయన తెలిపారు. దీనిని అరికట్టాలంటే వాహన చోదకులు, ప్రయాణికులు,మరియు ప్రజలు అందరూ రోడ్డు భద్రత పైన అవగాహన పెంచుకోవడం వలన, ప్రతి ఒక్కరూ వాటిని పాటించడం వలన సదరు ప్రమాదాలని నివారించవచ్చని తెలిపారు. వాహన చోదకులు తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియపరుస్తూ, టూ వీలర్ పై ప్రయాణం చేయువారు తప్పనిసరిగా హెల్మెట్ ను ధరించి వాహనం నడపవలెను. కార్లలో ప్రయాణించినప్పుడు సీట్ బెల్ట్ ను విధిగా పెట్టుకోవలెను. హెల్మెట్, సీట్ బెల్ట్ లు ధరించడం వల్ల కొన్ని వందల ప్రాణాలు కాపాడబడ్డాయి .కావున వాటిని నిర్లక్ష్యం చేయరాదు. మద్యం సేవించి వాహనం నడపరాదు. ఫోన్ మాట్లాడుతూ ఇతర ప్యాసింజర్లతో మాట్లాడుతూ మ్యూజిక్ వంటివి ఆపరేట్ చేస్తూ డ్రైవింగ్ చేయడం వలన దృష్టి మరలి ప్రమాదానికి గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అలాగే మితిమీరిన వేగంతో వాహనాలను నడప రాదని పరిమిత వేగం లోనే జాగ్రత్తగా డ్రైవింగ్ చేయవలెనని సూచించారు. షార్ప్ కర్వ్స్ బ్లైండ్ కర్వ్ లలో ఓవర్టేక్ చేయవద్దు .ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న స్థలాల వద్ద ఓవర్టేక్ చేయరాదు.స్కూల్ జోన్ల వద్ద, పనిజరుగు ప్రదేశాలలో వేగాన్ని తగ్గించి వెళ్ళాలి . పొగ మంచు, ధూళి, చీకటిగా ఉన్న సొరంగాల నుండి వెళ్లేటప్పుడు నెమ్మదిగా వెళ్ళాలి. కుడి ఎడమవైపు లకు తిరిగేటప్పుడు అడ్వాన్సుడ్ గా ఇండికేటర్ వేసి సైడ్ చూపించి తిరగవలెను.కారులో నుండి కుడి వైపు దిగుతున్నప్పుడు ఏవైనా వాహనాలు వెనక నుండి వస్తున్నాయో లేదో చూసుకునే దిగడం. అధిక దూరాలు ప్రయాణం చేసేటప్పుడు మధ్య మధ్యలో కొద్ది సేపు విశ్రాంతి తీసుకోవడం తప్పనిసరి. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వాహనాన్ని జాగ్రత్తగా నడపవలెను.కొన్ని రకాల దగ్గు మందులు ఎలర్జీ మాత్రలు నిద్రని కలుగజేస్తాయి కావున వాటిని వాడే వారు తప్పనిసరి పరిస్థితులలో డ్రైవింగ్ చేయాల్సి వస్తే ఇటువంటి మాత్రలను వాడకూడదు. డ్రైవర్లు తమ తమ వాహనాల ఫిట్నెస్ మరియు వివిధ భాగాలు కండిషన్లో ఉండేలా చూసుకోవాలి. తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ను కలిగి ఉండాలి. వాహన ఇన్స్యూరెన్స్ , పొల్యూషన్ తదితర పత్రాలు వెంట ఉంచుకోవాలి. పిల్లలు ,గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, దివ్యాంగులు గల ప్రదేశాలలో వేగాన్ని తగ్గించి జాగ్రత్తగా నడపవలెను. వాహనంలో వారి భద్రత తో పాటు పాదాచారుల భద్రత కూడా తమ బాధ్యతగా భావించి డ్రైవర్లు జాగ్రత్తగా వాహనాలని నడపవలెనని తెలిపారు. పాదాచారులకు జాగ్రత్తలు తెలియజేస్తూ ఎల్లప్పుడూ ఫుట్పాత్ పైనే నడవడం. ఎక్కడబడితే అక్కడ కాకుండా జీబ్రా క్రాసింగ్ ల వద్ద రోడ్డు దాటడం, జీబ్రా క్రాసింగ్ లేని పక్షాన ఐదు సూత్రాల కెర్చ్ డ్రిల్ అనగా" %ూ%. రోడ్డు చివర ఆగడం . కుడివైపుకి చూడడం %జ%.ఎడమవైపుకు చూడడం.మళ్ళీ కుడివైపుకు చూడడం %జు%.ఎటువంటి వాహనాలు రానట్లయితే అప్పుడు రోడ్డు దాటడం" సూత్రాన్ని పాటించడం. నిలకడగా ఉన్న వాహనం వెనుకనుండి గాని ముందు నుండి గాని రోడ్డు దాటకుండా ఉండడం .ట్రాఫిక్ సిగ్నల్స్ ని పాటించడం వంటివి పాటించడం ద్వారా ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చని సూచించారు. బస్సులలో ప్రయాణించు వారు ఫుట్ బోర్డు పై ప్రయాణం చేయరాదు. ఆటో లలో పరిమితికి మించి ప్రయాణం చేయరాదు. రైల్వే గేటు దాటునప్పుడు దగ్గర్లో రైలు రావడం లేదని నిర్ధారించుకున్న తర్వాతే దాటవలెనని అన్నారు.జిల్లాలో గల వివిధ పాఠశాలల్లో కళాశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థిని విద్యార్థులకు రోడ్డు భద్రత, రోడ్డు నియమాలు, మరియు వాటి ఉల్లంఘన చర్యల పైన అవగాహన కల్పిస్తూ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదు, మరీ ముఖ్యంగా మైనర్లు డ్రైవింగ్ చేయరాదని ,చేసిన యెడల వాహన యజమాని తో పాటు ,వారి తల్లిదండ్రులకి జరిమానా తో పాటు జైలు శిక్ష పడే అవకాశం ఉన్నందున ఇట్టి ఉల్లంఘన చర్యలకు పాల్పడరాదని తెలిపారు. యువత మితిమీరిన వేగంతో,హెల్మెట్ లేకుండా వాహనం నడపడం ,పబ్లిక్ ప్రదేశాలలో రోడ్ల పైన స్టంట్ లు చేయడం వంటివి చేసిన యెడల వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడతాయని అన్నారు. నేటి యువతరమే భావిభారత భవిష్యత్తు అని ఈ యొక్క రోడ్డు భద్రతలు వీరు పాటించడమే కాకుండా తమ కుటుంబంలోని వ్యక్తులకు చుట్టుపక్కల వారికి తెలియజేస్తూ తమ వంతుగా అవగాహన కల్పిస్తూ పాటిస్తూ సహకరించాలని తద్వారా ఎన్నో ప్రమాదాలని మరణాలని నివారించినవరమవుతామని అన్నారు, రోడ్డుపై ప్రయాణం మన గమ్యస్థానాలని సురక్షితంగా చేరుకోవడానికే కానీ అదే చివరి ప్రయాణం అయ్యేందుకు కాకూడదని, జాగ్రత్తలు పాటిద్దాం ప్రాణాలను కాపాడుకుందాం అని తెలిపారు.

ఈ భద్రతా మాస ఉత్సవాలలో భాగంగా జిల్లాలో పోస్టర్ విడుదల , కరపత్రాల పంపిణీ తో పాటు, బస్టాండ్, ఆటో స్టాండ్ ,రైల్వే స్టేషన్ ,పాఠశాలలు కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ర్యాలీలు నిర్వహించారు. రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఆటోలలో గ్రామ గ్రామానికి ప్రచారం చేయిస్తున్నారు. ప్రజలందరికీ అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమాలలో జిల్లా రవాణా శాఖ అధికారి వెంకట్ రెడ్డి , ఎం వి ఐ లు జోసఫ్ హోల్ట్ ,వీరేంద్ర నాయక్ , ఏ ఎం బి ఐ లు కిషోర్, శ్రీలక్ష్మి ,వరుణ్ కుమార్ , హెడ్ కానిస్టేబుల్ వెంకట్ యాదవ్, కానిస్టేబుల్స్ రాఘవేంద్ర , ప్రియాంక గౌడ్, లత, జాషువా, శ్రీను మరియు రవాణా శాఖ సిబ్బంది ,వాహనదారులు , ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

షాబాద్ మండలం లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్నిర్వహించినపామెన భీమ్ భరత్ ..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : షాబాద్ (జనం రిపోర్టర్):కేటిఆర్ అబద్ధం చెప్పడం మానుకోవాలని.ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం.ప్రతి రైతుకు రైతు భరోసా గా ఎకరాకు ఏటా 12 వేల రూపాయలు అందిస్తాం.వచ్చే జనవరి 26 రిపబ్లిక్ డే నాడు రైతులందరి ఖాతాలో మొదటి విడతగా ఎకరాకు 6000 రైతు భరోసా వేస్తాం.ఏదాది కాలంలోనే 54 వేల కోట్ల నిధులను వ్యవసాయ రంగానికి అందించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిది. 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కి దక్కుతుంది అన్నారుఎకరాకు 15000 రైతు భరోసా ఇచ్చేవాళ్లం మీరు చేసిన 7 లక్షల కోట్ల అప్పులకు నెలకు కోట్లు వడ్డీ కట్టలేక ప్రభుత్వం తల్లడిల్లి పోవాల్సి వస్తుంది.రిపబ్లిక్ డే నుండి అర్హులైన అందరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నాం. ప్రతి ఏటా నాలుగు లక్షల 50వేల మంది అర్హులకు ఇందిరమ్మ ఇళ్ళను అందిస్తున్నాంమీరు చేసేది రైతుల కోసం కాదు. మీరు చేసిన తప్పులను కప్పిపుచ్చుకుంటూ ఉనికిని కాపాడుకునేందుకు చేస్తున్న దొంగదీక్షలు మానుకోవాలి.గత 10 ఏళ్లలో నిరుద్యోగులను వీధిన పడేసి ని మీరు అస్తవ్యస్తం చేస్తే, అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే సీఎంరేవంత్ రెడ్డి గర55 వేల పోస్టులను భర్తీ చేశారు200 యూనిట్ల వరకు ప్రతి ఇంటికి ఉచిత కరెంటు ఇస్తే,మహిళలకు 500 రూపాయలకే గ్యాస్ కనెక్షన్లు ఇస్తే, ఉచిత బస్సును ఇస్తే మీరు ఓర్వలేక పోతున్నారు. గతంలో ఎప్పుడు లేని విధంగా విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచడం జరిగింది.ధాన్యం పండించిన రైతులకు క్వింటాలకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నాం.6 గ్యారంటీలు హామీలు నెరవేరుస్తున్న తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ భీమ్ భరత్ అన్నారు ... మరియు వీరితో పాటుగా పాల్గొన్న సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి , రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ మండల పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర జిల్లా నాయకులు చేవెళ్ళ నియోజక వర్గం సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.....

ఆంధ్రుల ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



నందలూరు,(జనం రిపోర్టర్):మండలం లోని బస్టాండ్ కూడలిలో నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా శనివారం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు జంగం శెట్టి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఆర్ టి సి చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు, పల్లె సుబ్రమణ్యం, క్లస్టర్ ఇంచార్జి పసుపులేటి ప్రవీణ్ కుమార్, లు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఆంధ్రుల ఆరాధ్య దైవం తెలుగు జాతి వైభవాన్ని దశ దిశల చాటిన మహనీయుడని, ప్రజలే దేవుళ్ళు– సమాజమే దేవాలయం అనే నినాదంతో దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసిన వ్యక్తి మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు కల్పించిన గొప్ప సంస్కర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల జనరల్ సెక్రెటరీ గొబ్బిళ్ళసుబ్బరాయుడు,చామంచిపెంచలయ్య,తాటి సుబ్బరాయుడు, గంటా గోపి, నందలూరు నీటి సంఘం అధ్యక్షులు బుశెట్టి వెంకటసుబ్బయ్య, మోదపోతుల రాము, నియోజకవర్గం ఎస్సీ సెల్ నాయకుడు జ్యోతి శివ , మైనార్టీ నాయకులు మహబూబ్ బాషా, మున్సూర్ భాష,గ్రామ కమిటీ అధ్యక్షులు గంధం గంగాధర్, ఎక్స్ ఎంపిటిసి భీమా మునిస్వామి, ఆడపూరు నీటి సంఘం అధ్యక్షులు రమేష్.బాబు, రాయల్ సేవా సమితి అధ్యక్షుడు గంగనపల్లి.శ్రీనివాసులు, మండల ఎస్సీ నాయకుడు గుండు సురేష్,నారపుశెట్టి శివ, మట్టి బాబు, షేక్ మౌలా, తుంటి రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

మానుకోట యాత్రను విజయవంతం చేయండి.....

రామగుండం నియోజకవర్గం ఉద్యమకారుల ఫోరం అసెంబ్లీ కన్వీనర్ పిడుగు కృష్ణ ముదిరాజ్....



రామగుండం(జనం రిపోర్టర్):రామగుండం:జనవరి 18. ఉమ్మడి వరంగల్ జిల్లా మానుకోట సంఘటన పై ఉద్యమకారుల ఫోరం అసెంబ్లీ కన్వీనర్ పిడుగు కృష్ణ ముదిరాజ్ మాట్లాడుతూ... 28. మే -2010 రోజున సీమాంధ్ర నాయకులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి నూతనంగా పార్టీ ఏర్పాటు చేసి, మహబూబాబాద్ రైల్వే స్టేషన్ ఆవరణలో బయలుదేరడానికి సిద్ధంగా ఉన్నప్పుడు తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున లేస్తున్న తరుణంలో వైయస్ జగన్ అడ్డుకున్న తెలంగాణవాదులు, ఉద్యమకారులు, విద్యార్థులు, సీమాంధ్ర నాయకులపై కంకర రాళ్లతో అడ్డుకుంటే, తెలంగాణ ఉద్యమకారులు పై సీమాంధ్ర నాయకులు తూటాల వర్షం కురిపించారు. 13 మంది తెలంగాణ ఉద్యమకారులు బుల్లెట్ దిగాయి, అందులోకి కేల్లి సుధాకర్ అనే తెలంగాణ ఉద్యమకారునికి రెండు బుల్లెట్ దిగాయి ఉవ్వెత్తున లేచిన తెలంగాణ ఉద్యమాన్ని గుర్తుచేసుకొని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన సందర్భంగా తెలంగాణ ఉద్యమ కారులను గుర్తించాలని, రేపు మానుకోట యాత్రను విజయవంతం చేయాలని ఉద్యమ కారులను కోరుతున్నామని తెలిపారు. హైదరాబాదులోని తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి శ్రీమతి సోనియాగాంధీ, ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు 6లో భాగంగా, ఒకటి తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాలు మ్యానుఫాక్చర్ పెట్టిన ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, అవి 1.తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి, 2. తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి, 3. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడానికి ఒక కమిటీ వేయాలి,4. ఉద్యమకారులకి గుర్తింపు కార్డు ఇవ్వాలి,5. ఉద్యమకారులకి బస్సు పాస్ తో సహా రైల్వే పాస్ కూడా ఇవ్వాలి, కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రాలు ఛత్తీస్గడ్ జార?ండ్ ప్రభుత్వాలలో ఉద్యమకారులను గుర్తించినట్టు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని డిమాండ్ చేస్తున్నాం అని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రామగుండం నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ పిడుగు కృష్ణ ముదిరాజ్ తెలిపారు.ఈ కార్యక్రమం లో మాడ నారాయణరెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు, తోడేటి శంకర్ గౌడ్ రాష్ట్ర కార్యదర్శి, అనుముల కళావతి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, శంకర్ నాయక్, వీర లాల్, ఒల్లాల మల్లేశం, మామిడి వీరేశం, అందా రాజకుమార్, బుంగ మహేష్, తెలంగాణ ఉద్యమకారులు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడేటి శ్రీనివాసరావు ను పరామర్శించిన డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్.



ఎన్టీఆర్ జిల్లా, (జనం రిపోర్టర్):నందిగామ, జనవరి 18: గుండె సంబంధిత సమస్యతో హైదరాబాద్ అపోలో హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు , చందర్లపాడు మండల ఎంపీపీ భర్త గుడేటి శ్రీనివాసరావు ను హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పిన ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్.

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడుదాం.....!!

ఐఎఫ్టియు జాతీయ అధ్యక్షుడు

అరెళ్ళి కృష్ణ, రాష్ట్ర అధ్యక్షుడు కె.విశ్వనాథ్ ల పిలుపు.....



రామగుండం(జనం రిపోర్టర్):రామగుండం:జనవరి 18. భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గోదావరి ఖని స్నేహ సాహితీ గ్రంథాలయంలో రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఐఎఫ్టియు జాతీయ అధ్యక్షుడు అరెళ్ళి కృష్ణ, రాష్ట్ర అధ్యక్షుడు కె. విశ్వనాథ్ లు మాట్లాడుతూ... నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నుండి కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని విమర్శించారు. పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాల సవరణ మూలంగా కార్మికులు సంఘాలు పెట్టుకునే హక్కు ను, సమ్మె చేసే హక్కు ను కోల్పోతున్నారని పేర్కొన్నారు. దేశ భక్తి



ముసుగులో గద్దె ఎక్కిన మోడీ ప్రభుత్వం దేశీయ పరిశ్రమలను ప్రైవేట్ పరం చేస్తు, కార్మికులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకుండా చేస్తుందన్నారు. రైల్వే, ఎల్ ఐసి, పోస్టల్ శాఖ, బిఎస్ ఎన్ ఎల్, ఓడరేవు లను కార్పోరేట్ శక్తులకు అప్పనంగా అప్పచెబుతున్నారని విమర్శించారు. సింగరేణి, విశాఖ ఉక్కు లాంటి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేయడానికి కుట్ర లు చేస్తుంది అని ఆరోపించారు. కనీస వేతన చట్టం అమలు చేయకుండా చోద్యం చూస్తోందని అన్నారు. అసంఘటిత రంగ కార్మికులను ఆదుకోవడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కార్మిక వ్యతిరేక మోడీ ప్రభుత్వం కు వ్యతిరేకంగా కార్మిక లోకం పోరాడాలని వారు పిలుపు ఇచ్చారు. సదస్సు కు ముందు గోదావరి ఖని పట్టణంలో ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. స్వతంత్ర చౌక్ నుంచి, లక్ష్మీ నగర్ ప్రధాన వీధుల నుంచి, ప్రధాన చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి వరదయ్య, మదార్, సహాయ కార్యదర్శి రాంసింగ్, కోశాధికారి లచ్చన్న, రాష్ట్ర నాయకులు అల్తాప్, టి. సాయిలు, విజయ్, రాజేందర్, గోపీనాథ్, సిహెచ్ ఐలయ్య, ఆనంద్, సంపత్, కాంతయ్య, రాంబాబు, సంగన్న, మనీష, రాజమణి, లక్ష్మీ, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

“స్వచ్ఛ పొన్నూరు” కు సహకరించండి .కమిషనర్.








పొన్నూరు (జనం రిపోర్టర్):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని శనివారం మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు ప్రారంభించారు. తొలుత మున్సిపల్ కార్యాలయం నుండి వివిధ శాఖల అధికారులతో కలిసి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పొన్నూరు పట్టణం స్వచ్ఛ పట్టణముగా ఉండేందుకు ప్రజల సహకరించాలని , స్వచ్ఛభారత్ మిషన్ అమలు చేద్దాం అంటూ నినాదాలు చేశారు. అనంతరం అంబేద్కర్ సెంటర్లో మానవహారం నిర్మించి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రజల వద్దకు తీసుకువెళ్లి విజయవంతం అయ్యేందుకు శాఖల సమన్వయంతో కృషి చేయాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ పొన్నూరు పట్టణాన్ని స్వచ్ఛందంగా నిర్మించేందుకు సహకరించాలని కోరారు. పట్టణములోని వివిధ వ్యాపార సంస్థలు మున్సిపల్ సిబ్బందికి సహకరించి” స్వచ్ఛ పొన్నూరు”నినాదాన్ని నూరు శాతం విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమం యొక్క ఉద్దేశాన్ని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బందితోపాటు సచివాలయ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల సభ్యులు ,ప్రజలు పాల్గొన్నారు.

విద్యాశాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమం





పొన్నూరు (జనం రిపోర్టర్):గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని మండల విద్యాశాఖ కార్యాలయంలో శనివారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. కార్యాలయం ప్రాంగణంలో చెత్త వ్యర్థాలను తొలగించి శుభ్రపరిచారు. ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత తప్పనిసరిగా పాటించి స్వచ్ఛంధ్రప్రదేశ్ కు సహకరించాలని ఆయన కోరారు. అనంతరం స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సిఆర్పిలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఒక చరిత్ర కారుడు
యుగపురుషుడు,విశ్వ విఖ్యాత నటసార్వభౌమ,పద్మశ్రీ

సమాజమే దేవాలయం...
ప్రజలే దేవుళ్ళు
ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదు..
ప్రభంజనం. అదొక సంచలనం.
ప్రజలే దేవుళ్ళు' అన్న సూక్తిని
మొదటిసారిగా రాజకీయాలకు
పరిచయం చేసిన మానవతావాది...

బాపట్ల :-(జనం రిపోర్టర్):యుగపురుషుడు,విశ్వ విఖ్యాత









నటసార్వభౌమ,పద్మశ్రీ,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం బాపట్ల పట్టణ ఏరియా వైద్యశాలలో పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ..విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళి అర్పిస్తున్నాను.ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదు.. ప్రభంజనం. అదొక సంచలనం. తెలుగువాడి విశ్వరూపం. వెండితెరపై రారాజుగా వెలుగొందారు, రాజకీయాల్లో మహానాయకుడిగా రాణించారు. తెలుగుదనానికి ప్రతిరూపంగా నిలిచారు. తెలుగుజాతి ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, ప్రజాసంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీ నిర్మితమైంది.'సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు' అన్న సూక్తిని మొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసిన మానవతావాది... నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన మహనీయుడు ఎన్టీఆర్. బడుగు బలహీన వర్గాల వారికి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన సమతావాది...స్త్రీలకు సాధికారతనిచ్చిన సంస్కర్త...స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఆ మహానాయకుని స్మృతికి నివాళులర్పిద్దాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో... “అధికారం అంటే పేదల జీవితాలు మార్చేందుకు వచ్చిన అవకాశం” అని నిరూపించిన మానవీయులు ఎన్టీఆర్ ఆశించిన సమసమాజాన్ని సాధించుకుందాం. ఎన్టీఆర్ ఆశయ సాధనలో అనుక్షణం పనిచేస్తామని...తెలుగు జాతిని నెంబర్ వన్ చేసేందుకు కంకణబద్ధులై ఉన్నామని తెలుపుతూ.. కోట్లాది హృదయాల్లో కొలువైన నందమూరి తారక రామారావు నాకు నిత్యస్ఫూర్తి. తన నటన కౌశల్యంతో తెలుగు జాతి కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన ఘనత ఎన్టీఆర్ దే. నటుడిగా తనని ఆదరించిన ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ని స్థాపించి రాష్ట్ర చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా కేవలం 8 నెలల్లో అధికారంలోకి వచ్చి ఎన్నో సంస్కరణలు చేపట్టారు. మహిళాలకు ఆస్తిలో సగం వాటా హక్కు కల్పించి వారికి ఆర్థిక సామాజిక గౌరవం కల్పించి మహిళ సంక్షేమం కొరకు విశేష కృషి చేసారు. 2 రూ.లకే కిలో బియ్యం, రేషన్ వ్యవస్థ ను ప్రవేశపెట్టి పేదప్రజల గుండెల్లో దేవుడై నందమూరి తారక రామారావు నిలిచారు అని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు గ తెలిపారు.ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు,జనసేన పార్టీ బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ,టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ,పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు,మండల పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, రాష్ట్ర తెలుగు మహిళ కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ ఎంపిపి మానం విజేత,తోట నారాయణ,మాజీ పట్టణ అధ్యక్షులు వడ్లమూడి వెంకటేశ్వరరావు,పల్లం సరోజిని మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్



జిన్నారం (జనం రిపోర్టర్):రాబోయే గణతంత్ర దినోత్సవం సందర్భంగా పటాన్చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో నిర్వహించనున్న ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో శనివారం సాయంత్రం స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఏటా మాదిరిగానే జాతీయ జెండా ఆవిష్కరణ, వివిధ పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు, మార్చ్ ఫాస్ట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పాఠశాలలకు నగదు బహుమతులు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రదర్శనలకు అనుగుణంగా మైదానంలో ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం మైత్రి మైదానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, మండల విద్యాధికారి నాగేశ్వర్ నాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పటాన్చెరు సీఐ వినాయక్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల హెడ్మాస్టర్లు పాల్గొన్నారు.

నల్లబెల్లి మండలం లెంకాల పల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకుని కూతురిని ఆశీర్వదించిన బి.ఆర్.ఎస్ మండల పార్టీ నాయకులు



వరంగల్(జనం రిపోర్టర్): ఈ రోజు నల్లబెల్లి మండలం లెంకాల పల్లి గ్రామానికీ చెందిన బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ నాయకుడు , గాదము పోశలు - మౌనిక దంపతుల కూతురు చి: అభినయ శ్రీ”” సారీ ఫ%శీ%క్షన్ కు హాజరైన చిన్నారులను ఆశీర్వదించిన మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ భానోత్ సారంగపాణి, పాక్స్ ఛైర్మన్ చెట్టుపల్లి మురళి దర్ , మాజీ ఎంపీపీకక్కేర్ల శ్రీనువాస్ గౌడ్ , గ్రామ పార్టీ అధ్యక్షుడు కొత్త పల్లి అశోక్ , ప్రధాన కార్యదర్శి మామిళ్ల పల్లి రాజు , మాజీ సర్పంచ్ గన్నే బోయిన చేరాలు , మాజీ ఎంపీటీసీ గూగులోతు సారయ్య , యాదవ సంఘం పెద్ద మనిషి గాధం సమ్మయ్య ,యాదళ్ళ కుమార స్వామి , యాదళ్ల నాగ రాజు ,చిన్నారిని ఆశీర్వదించారు.

మరణం లేని జననం ఎన్టీఆర్
29వ వర్ధంతి వేడుకల్లో ఎమ్మెల్యే ఎం ఎం కొండయ్య



వేటపాలెం (జనం రిపోర్టర్): మరణం లేని జననం ఎన్టీఆర్ ది అని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. 29వ వర్ధంతి వేడుకల్లో చీరాల శాసన సభ్యులు ఎం ఎం కొండయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. యుగపురుషుడు,విశ్వ విఖ్యాత నటసార్వభౌమ,పద్మశ్రీ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా శనివారం కొత్త నాగు, పల్లపోలు శ్రీనివాసరావు, దోగుపర్తి బాలకృష్ణ, జాగ్రత్తని పోతురాజు, ఆధ్వర్యంలో మండల పరిధిలోని వేటపాలెం గడియార స్తంభం నందు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం భాగంగా వేటపాలెం పంచాయితీ నందు పారిశుద్ధ్య కార్మికులకు 200 దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళి అర్పిస్తున్నాను.





ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదు.. ప్రభంజనం. అదొక సంచలనం. తెలుగువాడి విశ్వరూపం. వెండితెరపై రారాజుగా వెలుగొందారు, రాజకీయాల్లో మహానాయకుడిగా రాణించారు. తెలుగుదనానికి ప్రతిరూపంగా నిలిచారు. తెలుగుజాతి ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, ప్రజాసంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీ నిర్మితమైంది.'సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు' అన్న సూక్తిని మొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసిన మానవతావాది... నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన మహనీయుడు ఎన్టీఆర్. బడుగు బలహీన వర్గాల వారికి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన సమతావాది...స్త్రీలకు సాధికారతనిచ్చిన సంస్కర్త...స్వర్గీయ నందమూరి తారక రామారావు అన్ని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో... “అధికారం అంటే పేదల జీవితాలు మార్చేందుకు వచ్చిన అవకాశం” అని నిరూపించిన మానవీయులు ఎన్టీఆర్ ఆశించిన సమసమాజాన్ని సాధించుకుందాం. ఎన్టీఆర్ ఆశయ సాధనలో అనుక్షణం పనిచేస్తామని...తెలుగు జాతిని నెంబర్ వన్ చేసేందుకు కంకణబద్ధులై ఉన్నామని తెలుపుతూ.. కోట్లాది హృదయాల్లో కొలువైన నందమూరి తారక రామారావు నాకు నిత్యస్ఫూర్తి అన్ని తెలిపారు. తన నటన కౌశల్యంతో తెలుగు జాతి కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన ఘనత ఎన్టీఆర్ దే అన్నారు. నటుడిగా తనని ఆదరించిన ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ని స్థాపించి రాష్ట్ర చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా కేవలం 8 నెలల్లో అధికారంలోకి వచ్చి ఎన్నో సంస్కరణలు చేపట్టారు. మహిళాలకు ఆస్తిలో సగం వాటా హక్కు కల్పించి వారికి ఆర్థిక సామాజిక గౌరవం కల్పించి మహిళ సంక్షేమం కొరకు విశేష కృషి చేసారు అన్ని 2 రూ.లకే కిలో బియ్యం, రేషన్ వ్యవస్థ ను ప్రవేశపెట్టి పేదప్రజల గుండెల్లో దేవుడై నందమూరి తారక రామారావు నిలిచారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు పొగడదండ వెంకటేశ్వర్లు, పొగడదండ వెంకట సుబ్బారావు, పొగడదండ నరసింహ అందె శ్రీను తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com